జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 26 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :223 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 పంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ/కరస్పాండెంట్ ఇంక్వైరీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 ; సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 ; చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

జూడాల సమ్మె విరమణ

రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

జూడాల సమ్మెపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన జూడాల సంఘం

తమ డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థన

సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన జూడాల సంఘం

అమరావతి

జూనియర్ డాక్టర్ల సమ్మెపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సమ్మె విరమిస్తున్నట్లు ఏపీ జూడాల సంఘం ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టుకు నివేదించింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని జూడాల సంఘం అభ్యర్థించింది. దీంతో రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు జూడాల సంఘం నివేదించింది. స్టయిపెండ్‌ను 30 శాతం పెంపు. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచకూడదు. వైద్యశాఖలో - మిగతా3లో

‘అఖండ గోదావరి’ పేరుతో పుష్కరాలు

- నిర్వహణ ఏర్పాట్లపై సీఎం సమీక్ష
- గోదావరి పుష్కరాల నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.4,026 కోట్లతో 4,932 పనులు చేస్తున్నామన్న సీఎం
- 8 నుంచి 10 కోట్ల మంది భక్తులకు భారీ ఏర్పాట్లు.. ఏఐతో రద్దీ నియంత్రణ

అమరావతి

వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలను రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మికత, సంస్కృతి, పర్యాటకాన్ని మేళవిస్తూ ప్రపంచస్థాయి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భక్తులకు పవిత్రత, పారిశుద్ధ్యం, భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు ‘అఖండ గోదావరి’ పేరుతో పుష్కరాల - మిగతా3లో

ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

- ‘దేశీయ సంస్థలకే డీఆర్‌డీఓ క్షిపణి టెక్నాలజీ’
- రాజ్‌నాథ్ సింగ్ కీలక నిర్ణయం
- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం

కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

- మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ
- కులగణనపై ప్రధాని మోదీకి ఖర్గే, రాహుల్ సంయుక్త లేఖ
- కులగణనలో తెలంగాణ, బిహార్ పద్ధతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- రెండు రాష్ట్రాల్లో కులగణనలో అనుసరించిన విధానం స్పష్టంగా ఉందన్న ఖర్గే, రాహుల్

డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

- ప్రతి భారతీయుడు గర్వపడాలి: ప్రధాని మోదీ.. 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

గ్రేట్ గ్రీన్ వాల్‌లో తాటి వనాలు

- 55 లక్షల గింజలు నాటడమే లక్ష్యం
- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- 5,499 హెక్టార్లలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యమన్న డిప్యూటీ సీఎం పవన్
- ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయి

అమరావతి

సుదీర్ఘ తీర ప్రాంతాలకు సహజ రక్షణ కవచం కోసం చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో భాగంగా తాటి వనాలు పెంచే ప్రక్రియ మొదలైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో 55 లక్షల తాటి గింజలను నాటుతున్నట్లు చెప్పారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో లక్షా 65 వేల తాటి గింజలు నాటినట్లు తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు పని చేస్తాయని అన్నారు. తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉంచడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుందని వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ - మిగతా3లో

దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

- ఎస్ఐఆర్ నిర్వహించడానికి ధైర్యం, ఓటర్ల సహకారం అవసరం
- ఈసీఐ జ్ఞానేశ్ కుమార్
- ఎస్ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఈసీకి ధైర్యం ఉండాలని వెల్లడి
- అందుకు ప్రజల నుంచి సహకారం కూడా అవసరమని అభిప్రాయం
- ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది

క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఏపీ

- ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది: నారా లోకేశ్
- సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన లోకేశ్
- పెట్టుబడులతో ఏపీకి వచ్చే వారికి సింగిల్ విండోలో అనుమతులు ఇస్తామని భరోసా
- 1,325 మెగావాట్ల సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు లోకేశ్ శంకుస్థాపన

అమరావతి

క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెరలో 1,325 మెగావాట్ల సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం సుజ్లాన్ ఎస్?-144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్?ను ప్రారంభించారు. రూ. 10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. క్లీన్ ఎనర్జీలో 2019 - 24 మధ్యలో కేవలం 6 మెగావాట్ల సామర్థ్యమే అదనంగా ఏర్పాటు చేస్తే చంద్రబాబు నాయకత్వంలో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఏడాదిలోనే 4.2 గిగావాట్ల - మిగతా3లో

మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యమే బీసీ హాస్టల్ విద్యార్థి ప్రాణాపాయ స్థితికి కారణం : వేణుగోపాల్

గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): బీసీ హాస్టల్లో విద్యార్థి పాము కాటుకు, ప్రాణాపాయ స్థితికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని భారత రాజ్యాంగ అవగాహన వేదిక నాయకులు జింకల. వేణుగోపాల్ అన్నారు. సందర్భంగా జింకల వేణుగోపాల్ మాట్లాడుతూ పట్టణంలోని వాల్మీకి సర్కిల్ మెయిన్ రోడ్డు నుంచి బీసీ హాస్టల్ ముందుగా, స్మశానం మీదుగా శ్రీ చౌడేశ్వరి కాలనీ, విద్యానగర్, సోనియా గాంధీ కాలనీ, భీమ్‌రెడ్డి కాలనీలకు వెళ్లాల్సిన 60 అడుగుల ప్రధాన రహదారి కంప చెట్లు, చెత్తాచెదారం తొలగించాలని మున్సిపల్ అధికారులకు భారత రాజ్యాంగం తరపున ఎన్నోసార్లు విన్నపించిన పట్టించు కోవడంలేదని, అలాగే రహదారి ఆక్రమణకు గురై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ విషయంపై మండల సర్వే యర్‌ను సంప్రదించి రహదారి హద్దులను ఏర్పాటు చేయించా ము. ఎస్కేపీ డిగ్రీ కాలేజ్ యాజమాన్యం తమకు కేటాయించిన హద్దులలో ప్రహరీ గోడతో పాటు హాస్టల్ నిర్మాణం చేపట్టింది. అయితే రహదారి మధ్యలో ఉన్న పాత గోడను మాత్రం ఇప్పటివరకు తొలగించ లేదు. ఈ సమస్యపై టౌన్ ప్లానింగ్ అధికారులకు అనేకసార్లు తెలియజేసినా, ఇప్పటివరకు ఎటు వంటి చర్యలు తీసుకోలేదు. పలుమార్లు మున్సిపల్ అధికారుల కు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికే ముగ్గురు కమిషనర్లు మారినా, ఈ 60 అడుగుల రహదారికి ఇప్పటివరకు ఫార్మేషన్ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగితే ఇంజనీరింగ్ సెక్షన్ వైపు, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు టౌన్ ప్లానింగ్ వైపు చూపిస్తూ బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టుకుంటు న్నారు. ముఖ్యంగా సోనియా గాంధీ కాలనీకి చెందిన మహిళలు సాయంత్రం వేళల్లో పనుల కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో సరైన రహదారి లేకపోవడంతో విషపురుగులు, పాములు తదితర ప్రమాదాలను దాటుకుంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రాణనష్టం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? ప్రాణ నష్టంజరిగిన జరిగిన తర్వాతే మున్సిపల్ అధికారులు స్పందిస్తారా ఇకనైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, గుత్తి రోడ్డు నుంచి భీమ్‌రెడ్డి కాలనీ వరకు ఉన్న 60 అడుగుల రహదారిని వెంటనే క్లియర్ చేసి ఫార్మేషన్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని భారత రాజ్యాంగ అవగాహన వేదిక తరపునజింకల వేణుగోపాల్, సూర్యప్రసాద్,

నారాయణమరియు ఆయా కాలనీవాసులు డిమాండ్ చేశారు.

కడివెళ్ళలో నరసప్ప స్వామి ఆలయానికి రూ.80 వేల విరాళం అందించిన కె ఆర్ మురహర్ రెడ్డి

ఎమ్మిగనూరు, ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కడివెళ్ళ గ్రామంలోని శ్రీ నరసప్ప స్వామి దేవాలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠాపనకు వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు, ప్రజాపక్ష నేత కె.ఆర్. మురహరి రెడ్డి రూ.80 వేల ఆర్థిక విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, యల్లన్న, గోవిందు, ఉరుకుందు, పెద్దయ్య, లచ్చన్న, కర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి పొదుపు, సమగ్ర సస్యరక్షణ పాటించాలి- ఏఓ సరిత

నందవరం, ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి): మండల పరిధిలో ని నదికైరవాడి, పెద్దకొత్తిలి గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం లో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి సరిత వరి. ఇతర పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించాలని, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. పత్తి, కూరగాయల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు పాటించాలని తెలిపారు. వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు ముడత పురుగు, సుడిదోమ తదితరాలను ప్రారంభ దశలో గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు డి.చంద్రశేఖర్, ఎం.రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

మరుట్ల 2 లో భూగర్భ జలాలను తనిఖీ చేస్తున్న సర్వీసింగ్ ఇంజనీర్ కుల్లాయప్ప

ఆగస్టు 25 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కుడేరు మండలం మరుట్ల రెండవ కాలనీలో భూగర్భ శాఖ సర్వీసింగ్ ఇంజనీర్ కుల్లాయప్ప మరుట్ల రెండవ కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్ లో గల భూగర్భ జలాలను తనిఖీ చేయడం జరిగింది.ఇందులో గ్రౌండ్ వాటర్ 15 మీటర్లు (50) అడుగులలో గ్రౌండ్ వాటర్ ఉన్నట్లు తెలియజేశారు.

హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనకు ఎల్ఈడీ ప్రచార రథం ప్రారంభం

రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ ప్రచార వాహనాన్ని డీఎల్ఏటీఓ డా. ఎల్. రాధిక, డీసీహెచ్ ఎస్ డా. లక్ష్మీ ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, వ్యాధిపై ఉన్న అపోహల తొలగింపు, హెచ్ఐవీ పరీక్షల ప్రాధాన్యత, చికిత్స విధానం, ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎల్ఈడీ వాహనం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన అపోహలను తొలగించడంతో పాటు, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి సామాజికంగా, మానసికంగా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీని ముందుగానే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు ఏఆర్టీ చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించ వచ్చని తెలిపారు. పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎల్ఈడీ ప్రచార వాహనం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, 95-95-99 లక్ష్యాలు, హెచ్ఐవీ పరీక్షలు, ఏఆర్టీ చికిత్స, సురక్షిత ప్రవర్తన, అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. ఆనంద్ కుమార్, పీసీఎస్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి, పీసీఎస్ఎస్ సిబ్బంది, ఏరియా హాస్పిటల్, ఐసీటీసీ సిబ్బంది, జనచేతన ప్రాజెక్ట్ మేనేజర్, ఎల్‌డబ్ల్యూఎస్ ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన ప్రజా సంఘాలు

ఆగస్టు 25 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం (కలెక్టరేట్) ముందు "ఫైట్స్ ఫర్ రైట్స్ పిలుపుమేరకు మరియు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు హనుమంతు పాల్గొన్నారు. మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. తమ హక్కుల సాధన కోసం ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు కలెక్టరేట్ను ముట్టడించారు డిమాండ్లు వెనుకబడిన వర్గాల హక్కుల రక్షణ పూసల సామాజిక వర్గానికి రావాల్సిన సంక్షేమ ఫలాలు బుక్కరాయసముద్రం మండలంలోని పూసల కాలనీలో మెయిన్ రోడ్డు **లేకపోవడం:** కాలనీకి ప్రధాన రహదారి కనెక్షన్ లేకపోవడంతో వాహనాలు, రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది సీసీ **రోడ్లు, సైడ్ కాలవలు:** కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు లేవు. మురుగునీరు నిలిచిపో కుండా సైడ్ కాలవలు కూడా నిర్మించాల్సి ఉంది **తాగునీటి సమస్య:** శుద్ధి చేసిన తాగునీరు సక్రమంగా అందక నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మార్వో గారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) /పంచాయతీ కార్యదర్శికి పూసల కాలనీ తరపున ఎన్నోసార్లు తెలియచేసిన స్పందన లేదు జిల్లా కలెక్టర్ గారికి పూసల కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా కలెక్టర్ గారు మండలాలలో రెవిన్యూ అధికారులు అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఆంధ్రజోనల్ తైక్వాండో పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ వెస్ట్‌ఆంధ్ర జోనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు.తలారి సత్య బ్రూస్ లీ, తలారి సత్య గౌరవ్ లీ,పెరుమాళ్ ప్రసన్నలక్ష్మి,కే.పార్థసారధి రెడ్డి,గొల్ల దేవిక, ఈ.జస్మిత, సునీతలు గోల్డ్ మెడల్ సాధించగా,నేనావత్ కీర్తి వన్నెశ్రీ, గిరి ప్రియాలు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి మాట్లాడుతూ కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో కూడా రాణిస్తున్నారన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడాఎంతో ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి, ఇంచార్జ్ శశికళ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం మరియు పిఈటి మల్లికార్జున పాల్గొని విద్యార్థులను అభినందించారు.

గజ్జహళ్లి బావి ఈరన్న స్వామి ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

హోళగుంద, ఆగస్టు 25, ప్రజా జ్యోతి న్యూస్ – మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలోని ప్రసిద్ధ బావి ఈరన్న స్వామి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి విగ్రహ ప్రతిష్ఠ, హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వామివారికి విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించనున్నారు. మహోత్సవానికి విచ్చేసే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గజ్జహళ్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

విద్యార్థుల భద్రతపై వైకుంఠం జ్యోతి అప్రమత్తత

అధిక సంఖ్యలో పిల్లలను తరలిస్తున్న ఆటో డ్రైవర్‌కు హెచ్చరిక

ఆలూరు/హోళగుంద, ఆగస్టు 25, ప్రజా జ్యోతి న్యూస్ – విద్యార్థుల భద్రత విషయంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ప్రత్యేక శ్రద్ధ చూపించారు.ఆదోని నుంచి ఆలూరు వెళ్తున్న సమయంలో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకుని వెళు న్న వాహనాన్ని గమనించి వెంటనే స్పందించిన వైకుంఠం జ్యోతి ఆటోను ఆపించి, చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడేలా అధిక సంఖ్యలో విద్యార్థులను ఆటోలో తరలించడం ప్రమాదకరమని డ్రైవర్‌కు సూచించారు. భవిష్యత్తులో ఇలాం టి ఘటన పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. విద్యార్థులను సురక్షితంగా పాఠశాలకు తీసుకెళ్లడం, తీసుకురావడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో పిల్లలను వాహనాల్లో తరలించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పదవిలో ఉన్నా ప్రజల్లో ఉన్నా విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వైకుం ఠం జ్యోతి స్వయంగా స్పందించడం స్థానికంగా చర్చనీయాం శంగా మారింది. చిన్నారుల భద్రత కోసం ఆమె తీసుకున్న తక్షణ చర్యపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు ఉంటాయి:ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ఆలమూరు ఆగష్టు 25(ప్రజాజ్యోతి):పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు ఉంటాయని, ప్రజలు ఈ బంకుల్లో పెట్రోల్ కొట్టించుకొని పోలీస్ శాఖకు సహకరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో ఆయన ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్, కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి నరేష్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. పోలీసులు సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకులను ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు పిలుపునిచ్చారు.

మంత్రాలయంలో శ్రీ గురు రాఘవేంద్ర స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు

రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం..
రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు

,మంత్రాలయం ఆగస్టు 25(ప్రజా జ్యోతి):మంత్రాలయంలోని ప్రసిద్ధ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి. విజయ నాగేశ్వర రెడ్డి, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టి.డి.పి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, జోన్ -5 ఇంచార్జి శ్రీనివాస రెడ్డి మంగళవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ గురు రాఘవేంద్ర స్వామివారి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామివారు మంత్రులకు శేషవస్త్రం కప్పి, ఫలమంత్రాక్షితలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంత్రుల మఠం దర్శనానికి ముందుగా మంచాలమ్మ గ్రామదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, జిల్లా అభివృద్ధి, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమం లో నందవరం టీడీపీ మండలం అధ్యక్షులు కాశీం వలి, ఎమ్మిగనూరు మండలం అధ్యక్షులు కేటి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు మార్చాలి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే లక్ష్యం.. ఐక్య పోరాటమే బలం..!

హోళగుందలో ఎం ఆర్ పి ఎస్ - ఎం ఎస్ పి నూతన మండల కమిటీల ఎన్నిక
అణగారిన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగుదామని పిలుపు

హోళగుంద,ఆగస్టు 25, ప్రజా జ్యోతి న్యూస్ - మందకృష్ణ మాదిగ ఆశయాల సాధనకు అణగారిన వర్గాలు ఐక్యంగా కృషి చేయాలి జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మండల కేంద్రంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఎం ఆర్ పి ఎస్ - ఎం ఎస్ పి ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, హోళగుంద మండల ఇన్‌చార్జి ఆస్పరి పెద్ద సంజప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ దేశంలో ఏ కుల సంఘానికి దక్కని గౌరవాన్ని మాదిగలతో పాటు అణగారిన వర్గాలకు తీసుకువచ్చారని అన్నారు. 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం నేడు దేశంలోని అనేక రాష్ట్రాలకు విస్తరించి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో వికలాంగుల సంక్షేమం, ఆరోగ్యశ్రీ, నిరుపేదలకు బియ్యం, ఎస్ సి,ఎస్ టి, బి సి ఉద్యోగ ప్రమోషన్లు, వివిధ సంక్షేమ పథకాల సాధన కోసం జరిగిన పోరాటాల్లో మందకృష్ణ మాదిగ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, కాన్షీరాం ఆశయాల సాధన కోసం మాదిగలు, ఉపకులాలతో పాటు ఎస్ సి,ఎస్ టి,బి సి, మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఎం ఎస్ పి నూతన మండల కమిటీ

ఎం ఎస్ పి మండల అధ్యక్షుడిగా చిన్నయాట దేవప్ప రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధికార ప్రతినిధిగా నాగరకన్వి వెంకటేష్ మాదిగ ఎంపికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎం ఆర్ పి ఎస్ నూతన మండల కమిటీ

ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడిగా ఎస్. కెంచప్ప రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధికార ప్రతినిధిగా తప్పెట మల్లికార్జున మాదిగ ఎంపికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హెబ్బటం పక్కిరప్ప, జిల్లా సీనియర్ నాయకులు బి. మల్లికార్జున, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు చిన్నయాట దేవప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పంచగుండిగ వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, సమ్మతగిరి తిక్కప్ప, కోకిలతోట గోవర్ధన్, లక్ష్మీకాంత్, డి. వెంకటేష్, మృత్యుంజయ, సినిమా మంగన్న, ముత్తయ్య, వరాల మల్లీ, లింగంపల్లి శేషగిరి, తప్పెట మల్లికార్జున, నాగరాజ్, పల్లి ఈరన్న, చిన్నయాట మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. మండలంలో ఎం ఎస్ పి - ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీలను మరింత బలోపేతం చేసి,అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పనిచేస్తామని నూతన కమిటీ నాయకులు తెలిపారు.

40% అర్హత మార్కులతో ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష నిర్వహించాల్సిందే !

యుటిఎఫ్ కడప జిల్లా శాఖ డిమాండ్.

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రాయితీలు లేని అర్హత మార్కులతో, ఆన్లైన్ విధానంతో పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ టెట్ వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడపలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రయోజనం లేని స్పెషల్ టెట్ విధానాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 40% అర్హత మార్కులతో, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా పాత విధానాన్నే కొనసాగిస్తూ స్పెషల్ టెట్ పేరుతో నోటిఫికేషన్ జారీ చేయడం సహేతుకమైన చర్య కాదన్నారు. స్పెషల్ టెట్ నిర్వహణ విషయంలో ప్రభుత్వ వైఖరి చూస్తే "కొత్త సీసాలో పాత సారా" చందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ నియమాకాలకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2010 సంవత్సరంలో విద్యాహక్కు చట్టాన్ని రూపొందించిందని, ఈ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23 (1) కు వివరణ ఇస్తూ చట్టంలో చేర్చిన అంశాల ఆధారంగా ఉపాధ్యాయ నియామకాలకే కాకుండా, సర్వీసులో కొనసాగాలన్నా, పదోన్నతి పొందాలన్నా టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందన్నారు. 2010 సంవత్సరానికి ముందు ఉద్యోగ నియామకాలు పొందిన ఉపాధ్యాయులందరూ ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు సాధించి ఉపాధ్యాయ వృత్తి లోకి వచ్చారన్నారు. 30 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకుని, 50 ఏళ్ల వయసు పైబడిన వారే ఎక్కువ మంది ఉన్నారని వారు తెలిపారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు సైతం టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిందేనని నిబంధనలు పెట్టి ఉపాధ్యాయుల మెడపై కత్తి వేలాడదీయడం తగదన్నారు. విద్యాహక్కు చట్టం-2010 సెక్షన్ 23 (1)కి చట్ట సవరణ చేయడం ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించడానికి పాలకవర్గాలు ఏమాత్రం కృషి చేయడం లేదని విమర్శించారు. పరీక్షలలో ఇస్తున్న ప్రశ్నల స్థాయి నోటిఫికేషన్ లో పేర్కొన్న సిలబస్ కంటే పై స్థాయిలో, అత్యంత కఠినంగా ఉంటున్నదన్నారు. దీంతోపాటు ఉపాధ్యాయుల బోధనకు సంబంధం లేని సబ్జెక్టులోని అంశాల పై పరీక్ష రాయాలనటం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులు ఒకవైపు పాఠశాలల్లో విద్యా బోధన చేస్తూ, మరోవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ, వయసు రీత్యా వచ్చిన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ టెట్ ఉత్తీర్ణత సాధించడం కష్టతరంగా ఉందన్నారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ , అందులో సంఘాలు కోరిన రాయితీలు ఏ ఒక్కటీ లేకపోవడం సరికాదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రిజర్వేషన్లతో నిమిత్తం లేకుండా అర్హత మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని, ఆఫ్ లైన్ విధానం ద్వారా పరీక్ష నిర్వహించాలని, గణితం మరియు సైన్సు ఉపాధ్యాయులకు వారు బోధిస్తున్న సబ్జెక్టులలో మాత్రమే పరీక్ష నిర్వహించాలని చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యాహక్కు చట్టం 23 (1) కి సవరణ చేయడం ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపుకు కృషి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలనే విజ్ఞప్తిని సైతం రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం తగదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసి తమిళనాడు ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణలోకి తీసుకొని, స్పెషల్ టెట్ లో 40 శాతం అర్హత మార్కులను ప్రవేశపెట్టాలని, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని, టెట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందు కు విద్యా హక్కు చట్టం 23(1) కి సవరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరుబాట పట్టక తప్పదని హెచ్చరించారు. తక్షణం ప్రభుత్వం స్పందించకపోతే 26వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 3వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్. ఎజాస్ అహ్మద్, జి.గోపీనాథ్, డి.వి.సుబ్బా రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర రాహుల్, సరస్వతి, యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రామ కేశవ, చెన్నయ్య, హిపాజతుల్లా, కాయపాటి రామాంజనేయులు, నాగేంద్ర, నాగరాజు, గీత తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లోఉన్న కుటుంబానికి పరామర్శ!..

కృష్ణారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం!..

5000/- రూపాయలు అందజేత!..

వి.ఆర్.పురం,ఆగస్టు25(ప్రజాజ్యోతి ప్రతినిధి)కృష్ణారెడ్డి, మన మధ్యలేకున్నా ఆయన జ్ఞాపకాలు ఆయన, వై.కా.పా, పార్టీకోసం, కమిట్మెంట్ ఉన్న కార్యకర్తగా మంచి గుర్తింపు పొందారని, ఆయన మరణం, పార్టీకి తీరని లోటని, వై.కా.పా,నాయకులు పేర్కొన్నారు. మంగళవారం,వారిస్వగ్రామం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించామని వివరించారు. ఆకుటుంబానికి 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందించామని వివరించారు. వివరాల్లోకి వెళ్తే శ్రీ రామగిరి,గ్రామ పంచాయతీ, చొక్కన పల్లిగ్రామానికి చెందిన, వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి, అనారోగ్యంతో కాకినాడ, హాస్పటల్ నందు నిన్న సాయంత్రం మరణించడం జరిగినదని, మంగళవారం, వైఎస్ఆర్సిపి మండల నాయకులు,ఇంటికివెళ్లి భార్యా, పిల్లలను పలకరించి, ఆర్థికసాయంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగినదని వివరించారు.ఈ సందర్భంగా వరరామచంద్రాపురం, మండలం వైఎస్ఆర్సిపి మండల నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, మాట్లాడుతూ కృష్ణారెడ్డి, చనిపోవడం బాధాకరమని, పార్టీ లోచురుకుగా పని చేసే కార్యకర్తని కోల్పోయామని వారికుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలానే వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీమండల కమిటీఅండగా ఉంటుందని,ఏ కష్టం వచ్చినా ఆదుకుంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి జిల్లా అధికారి ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,(బాలు)ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ఐటీ వింగ్ అధ్యక్షులు ముత్యాల గౌతంప్రభాకర్,మండల వైస్ ప్రెసిడెంట్ వడ్డాణపు రాజారావు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు,మండల నాయకులు జొన్నాడ నాగేశ్వరరావు, సొంది చిరంజీవి,నాళ్లరపు లక్ష్మణరావు, నాళ్లరపు అశోక్,తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమం లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి

ఆగస్టు 25 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జీ శ్రీనివాస్ నాయుడు :- రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి ఆదేశాలు మేరకు మెట్టు క్యాంపు కార్యాలయంలో భాగంగా సర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మెట్టు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల ఆఖరి లోపల నోటీసులు అందుకున్న ఓటర్ల ను గుర్తించి దానికి తగు జిరాక్సును బిఎల్ఓ కు అందజేయాలని బిఎల్ఏలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు, బిఎల్ఎలు మండల బూత్ కన్వీన రాష్ట్ర జిల్లా తాలూకా మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈరన్న స్వామికి 92 లక్షల ఆదాయం

కౌతాళం ఆగస్టు 25 ప్రజా జ్యోతి కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి ఆలయం నందు మంగళవారం రోజున హుండీ లెక్కించారు.ఈ హుండీ మూడు రోజులకు వచ్చింది. అందులో 92,46,685/-రూపాయలు నగదు వచ్చింది అలాగే బంగారం 21 గ్రాములు 500 మిల్లి గ్రాములు వెండి 15 కేజీలు 200 గ్రాములు 2026 శ్రావణమాసం ఉత్సవాల సందర్భముగా శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి ఆధ్వర్యంలో, శ్రీ టి.జి పాండురంగ శెట్టి పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి బి.నరసింగ్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్, డి.ఇ.ఓ కార్యాలయం, కర్నూల్, దేవస్థాన పర్యవేక్షకులు మరియు సిబ్బంది, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉరుకుంద సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.

ప్యాపిలి ప్రజా జ్యోతి ఆగస్టు 25 ఈ రోజు ప్యాపిలి మండలంలోని చిన్నపొదిల్లా గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పుల్లాసి చిన్న మాదన్న గారు మరణించడం పట్ల గౌరవ డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ కోట్ల సుజాతమ్మ గారు త్రివ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మాదన్న గారి మృతదేహానికి వారి నివాసానికి వెళ్లి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. టిడిపి నాయకులు పుల్లాసి దస్తగిరి పులాసి శివ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

డిలైట్‌లో సైబర్ సెక్యూరిటీ ఉద్యోగం సాధించిన ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి

చేబ్రోలు గ్రామానికి, కళాశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా యాదగిరి మౌనిక విజయం

బెంగళూరుకు చెందిన ప్రతిష్ఠాత్మక డిలైట్ సంస్థలో సాస్ అనలిస్ట్‌గా ఎంపిక.. అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగం

కాకినాడ జిల్లా చేబ్రోలు (ప్రజా జ్యోతి) చేబ్రోలు ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి యాదగిరి మౌనిక సైబర్ సెక్యూరిటీ రంగంలో ప్రతిష్ఠాత్మక ఉద్యోగాన్ని సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు, స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన మౌనిక తన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో బెంగళూరుకు చెందిన ప్రముఖ డిలైట్ సంస్థలో సైబర్ సెక్యూరిటీ విభాగంలో సాస్ అనలిస్ట్‌గా ఎంపికయ్యారు. అత్యధిక ప్యాకేజీతో ఆమెకు ఉద్యోగం లభించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టి. ప్రేమ్ బోస్కో తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మౌనిక ఉద్యోగ సాధన వివరాలను వెల్లడించారు. సైబర్ సెక్యూరిటీ ప్రస్తుతం దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అత్యంత కీలకమైన, విస్తరిస్తున్న సాంకేతిక రంగాల్లో ఒకటని, ఈ రంగంలో విద్యార్థులు నైపుణ్యం సాధించేలా కళాశాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.మౌనిక తన విద్యాభ్యాస సమయంలో చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదల, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా ప్రతిష్ఠాత్మక సంస్థలో ఉద్యోగాన్ని సాధించారని ప్రేమ్ బోస్కో అభినందించారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో అవకాశాలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుంటే ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో మంచి ఉద్యోగాలను సాధించవచ్చని ఆయన తెలిపారు.

ఘనంగా సత్కరించిన కళాశాల యాజమాన్యం

డిలైట్ సంస్థలో ఉద్యోగానికి ఎంపికైన యాదగిరి మౌనికను ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ, డైరెక్టర్ బుర్రా అఖిలేష్ మౌనికను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ.. మౌనిక సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన విద్య, నిరంతర సాధనతో ప్రపంచస్థాయి సంస్థల్లో ఉద్యోగాలను సాధించగలరని మౌనిక విజయం మరోసారి నిరూపించిందన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ అందించి, ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు పట్టుదల, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.సైబర్ సెక్యూరిటీ రంగంలో సాస్ అనలిస్ట్‌గా ఉద్యోగాన్ని సాధించిన మౌనికకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు. ఉద్యోగ జీవితంలో మరింతగా నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేస్తూ మౌనిక సాధించిన విజయంతో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా సాంకేతిక రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను అందించేందుకు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిరంతరం వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, ప్రముఖ కంపెనీలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు అవకాశాలు కల్పించడం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు పేర్కొన్నారు.మౌనిక సాధించిన విజయం ఈ శిక్షణ కార్యక్రమాల ఫలితానికి నిదర్శనమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. విద్యార్థుల ప్రతిభకు తగిన వేదిక కల్పిస్తూ భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలను కళాశాల క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వై.ఎన్. రాజశేఖర్, వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని యాదగిరి మౌనికను అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.డిలైట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో ఉద్యోగం సాధించిన మౌనిక విజయం చేబ్రోలు గ్రామానికి, ఆమె తల్లిదండ్రులకు, ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.

బాణం గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం

- లాభదాయక వ్యవసాయ పద్ధతులు , పంటల సంరక్షణ పై అవగాన

- రైతులు యాజమాన్య పద్ధతులను అనుసరించాలి

- డి. ఏ.పి ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

- ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కింద పంట బీమాలో ఈ నెల 31 వ తేదీ లోగా నమోదు చేసుకోవాలి

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :ఆత్మా వారి సౌజన్యంతో పొందూరు మండలం బాణం గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఆమదాలవలస శాస్త్రవేత్తలు డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ స్వాతి, జిల్లా వనరుల కేంద్రం (డి.ఆర్.సి) ఏవో రేణుకాసాయి, ఏ .ఈ.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ లాభదాయక వ్యవసాయ పద్ధతులు, సాగులో పాటించాల్సిన సాంకేతిక అంశాలు, చీడపీడల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ స్వాతి వరి పంటలో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు, కలుపు నివారణ మరియు చీడపీడల నియంత్రణపై రైతులకు శిక్షణ ఇచ్చారు.జిల్లా వనరుల కేంద్రం ఏవో రేణుకాసాయి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పంట సంరక్షణ చర్యలపై వివరించారు. ఏ .ఈ.ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా, డీఏపీ ఎరువులు ఎంఆర్‌పీ ధరలకే విక్రయించబడుతున్నాయని తెలిపారు. ఎక్కడైనా ఎరువుల విక్రయంలో బలవంతపు లింకులు ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎం.ఎఫ్.బి.వై) కింద పంట బీమాలో ఈ నెల 31వ తేదీ వరకు నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున రైతులందరూ నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే ఈ-పంట నమోదు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.పంట బీమాకు ఈ-పంట నమోదు ఆధారంగా ఉండే నేపథ్యంలో, రైతులు తాము సాగు చేస్తున్న పంటను ఈ-పంటలో సక్రమంగా నమోదు చేసుకుని, సంబంధిత ఈ-కేవైసీ ప్రక్రియను కూడా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్

- మజ్జిలిపేటలో మృతుడి కుటుంబానికి రూ.లక్ష సి.ఏం.ఆర్.ఎఫ్ ఆర్థిక సహాయం

పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం మజ్జిలిపేట గ్రామ మాజీ ఎంపీటీసీ సువ్వారి రమణ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే రవికుమార్ అండగా నిలిచారు. కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి రూ.1 లక్ష ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే విశేష కృషి చేశారు.మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును మంగళవారం నాడు ఆయన స్వయంగా మజ్జిలిపేటలోని సువ్వారి రమణ నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారు, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కష్టకాలం లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొ న్నారు. సువ్వారి రమణ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓటర్లు ఆందోళన చెందవద్దు. ఎన్నికల అధికారి అర్జున్ రావు

చింతూరు ఆగష్టు 25 ప్రజాజ్యోతి పోలవరం జిల్లా చింతూరు మండలం లోని చట్టి గ్రామంలో 343 బూత్ కు చెందిన ఓటర్లు ఆందోళన చెందవద్దని ఓటు హక్కును కోల్పోవడం జరగదని ఎన్నికల అధికారి జి అర్జున్ రావు తెలిపారు. సోమవారం మీడియా లో వచ్చిన న్యూస్ పై ఓటర్ల ఆందోళన పై అధికారులు స్పందించారు.మంగళవారం ఉదయం చట్టి సచివాలయం వద్ద ఓటు హక్కు పై ఆందోళన చేపట్టిన ఓటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్ ఎన్యుమరేషన్ ఫామ్ లు బి యల్ ఓ అసిస్టెంట్ బిఎల్ ఓ లు ప్రజలకు అందించకపోవడం తోనే ఈ ఆందోళనకు కారణమని ఆయన అన్నారు. 343 బూత్ కు చెందిన 321 మంది ఓటర్లు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని అన్నారు. బూత్ లో అర్హత కలిగిన ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు ఉంటుందని ఆయన అన్నారు.కొత్తసర్ ఎన్యుమరేషన్ ఫామ్ లు అందించడంలో నిర్లక్ష్యం వహించిన బిఎల్ ఓ , అసిస్టెంట్ బిఎల్ ఓ ల పై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఫిర్యాదు జరిగిందని ఎన్నికల అధికారి అర్జున్ రావు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన గ్రామ మండల కమిటీలను నిర్మాణం విజయవంతం చేద్దాం

గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ సూచన మేరకు సోమవారం గుంతకల్లు నియోజకవర్గా ల, గుంతకల్లు మండలం కమిటీ నిర్మాణం కోసం దంచర్ల గ్రామం నూతన గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండలం అధ్యక్షుడు రాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీ ఎస్ బలోపేతానికి నూతన గ్రామ మండల కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా సోమవారం దంచర్ల గ్రామంలో యువకులు పెద్దలతో సమావేశం నిర్వహించి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం గురించి ఎంఆర్పిఎస్ సాధించిన విజయాల గురించి భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయక త్వంలో జరిగే పోరాటం గురించి చదువు యొక్క ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. అలాగే నుంచి దంచర్ల గ్రామంనుంచి 29 వ తారీఖున జరిగే మండల సమావేశానికి అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాల్సిం దిగాకోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పి మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహులు మాదిగ, మండల అధ్యక్షుడు రాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బాలాంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ ప్రచారకర దర్శి మంజునాథ్ మాదిగ, కసాపురం గ్రామ అధ్యక్షులు మోహన్ మాదిగ, ఉపాధ్యక్షులు కిరణ్ మాదిగ, ఓబులేసు మాదిగ, చిన్నపుల్లన్న మాదిగ, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో సరిగ్గా పనిచేయని ఎయిర్‌టెల్ వై.ఫై వినియోగదారులపట్ల తీవ్ర నిర్లక్ష్యంవహిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు!..

వి.ఆర్.పురం,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏజెన్సీ మండలంలో ఎయిర్‌టెల్ వై.ఫై సేవలు అధ్వానంగా తయారయ్యాయని, కస్టమర్ల సమస్యలపై డిస్ట్రిబ్యూటర్లు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక వినియోగదారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నెట్‌వర్క్ సరిగ్గా పనిచేస్తుందని, ఎటువంటి ఇబ్బందులు ఉండవనినమ్మబలికి కొత్త వైఫై కనెక్షన్లుఇప్పించారని కస్టమర్లు తెలిపారు.ప్రారంభంలో డిష్, వైఫై ఉచితం అనిచెప్పి మొదటి నెల 1500/-రూపాయలు వసూలుచేసి,50రోజుల ఉచిత సేవలు అందించారని పేర్కొన్నారు. ఆ తర్వాత నుండి నెలకు 800/-రూపాయల చొప్పున క్రమంతప్పకుండా రీఛార్జ్ చేయించుకుంటున్నప్పటికీ, సిగ్నల్ సరిగ్గా రాక నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంతోష్ కుమార్, శ్రీనివాసు,మానస తాళ్ల తదితర వినియోగదారులు ఆవేదన వ్యక్తంచేశారు. వైఫై సరిగ్గా పనిచేయడం లేదని డిస్ట్రిబ్యూటర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే,వారుకనీసం ఫోన్ ఎత్తడంలేదని కస్టమర్ల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత ఎయిర్‌టెల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఏజెన్సీ ప్రాంతంలో వైఫై సిగ్నల్ సమస్యను పరిష్కరించాలని,బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న డిస్ట్రిబ్యూటర్లపై చర్యలు తీసుకోవాలనివినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

గమనించండి!..

మండల ప్రజలకు విజ్ఞప్తి!..

ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట ల వరకు విద్యుత్ అంతరాయం!..

లైన్ ఇన్స్పెక్టర్ కె బాపూజీ!..

వి.ఆర్.పురం, ఆగస్టు25 (ప్రజాజ్యోతి ప్రతినిధి) మండల ప్రజలకు విజ్ఞప్తి.బుధవారం శబరి వంతెనపై "సోలార్ లైట్స్"అమర్చే కార్యక్రమం ఉన్నందున ఉదయం9 గంటల నుండి సుమారు 2 గంటపాటు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వరరామచంద్రాపురం,లైన్ ఇన్స్పెక్టర్కె బాపూజీ, సూచించారు. మంగళవారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని ఏళ్లుగా శబరివంతెనపై విద్యుత్ సౌకర్యంలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కోసం బుధవారం సోలార్, "లైట్స్" ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అంచేత ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అంతరాయం కలుగుతుంది వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాన్ని చెప్పిన వారిలో లైన్ మెన్,వి రాంబాబు,జూనియర్ లైన్మెన్ రమేష్ చంద్ర,తదితరులు ఉన్నారు.

టెన్త్, ఇంటర్ పరీక్షలలో అత్యధిక మార్కులు సంపాదించుకు న్న ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు అవోపా ఎడ్యుకేషనల్ ప్రోత్సాహక బహుమతుల

గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): అవోపా ఎడ్యుకేషనల్ సొసైటీ గుంతకల్లు వారి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, గత ఏప్రిల్ లో జరిగిన టెన్త్, ఇంటర్ పరీక్షలలో అత్యధిక మార్కులు సంపాదించుకు న్న ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ మరియు ఇప్పుడు చదువు కుంటున్న కొంతమంది ఆర్య వైశ్య విద్యార్థిని విద్యార్థు లకు ఆర్థిక సహాయాన్ని అందజేసే కార్యక్రమం జరిగింది. వక్తలు మాట్లాడు తూ సమాజంలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మొట్టమొద టగా ముందుండేది. ఆర్యవైశ్యులైనని, అలాగే గుంతకల్లు అవోపా ఇద్యుకే షనల్ సొసైటీ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ సహాయం వల్ల ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు తమ జీవితాల్లో వెలుగు నింపుకున్నారని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవోపా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు కందూరి శ్రీనివాసులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందూరి కృపాకర్ అవోపా రాష్ట్ర కోశాధికారి శంకర్ నారాయణ, అవోపా రీజనల్ వైస్ చైర్మన్ లోకేంద్రనాథ్, ఆవోప గుంతకల్ అధ్యక్షులు ధారా రామ్మోహన్ ఇతర ఆర్య వైశ్య పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సమైక్యల సమావేశం...!!

జి.కొండూరు :(ఆగస్టు 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామంలో మంగళవారం గ్రామ సమైక్యల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిరప్ సీఈఓ అలాగే ఐ ఎయస్ కరుణ హాజరు కాగా ఈ సందర్భంగా జీరో పపర్టీ ద్వారా మండలల్లో గ్రామంలో అత్యంత నిరుపేదలను ఏ విధంగా గుర్తించారో...ద్వాక్రా మహిళ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అందరూ పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అత్యంత నిరుపేదలను ప్రభుత్వం ద్వారా తగు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈవో ఆర్.రాముల నాయుడు,డి ఆర్ డి ఎ నాంచారావు, డి పి యం సిరప్ కామేశ్వరి, డిపిఎం సహాయ రాజు ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుండి సాధ్విక్, గ్రామ సమైక్యల సభ్యులు,డోక్రా సభ్యులు, సీసీలు వివోలు మండల సమైక్య ప్రెసిడెంట్ హైమావతి, ఏపీయం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో రాత్రిపూట పోలీసుల గస్తీ పెంచి దొంగతనాలు నివారించండి

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు

మండల కేంద్రమైన పామిడి పట్టణంలో దొంగతనాల నివారణలో భాగంగా పోలీసుల గస్తీ పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ వాసులు మండల అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి వేళ సరస్వతీ విద్యా మందిరం పక్క వీధిలో గుర్తు తెలియని దుండగుడు ద్విచక్ర వాహనాన్ని దొంగలించుటకు తీవ్రంగా ప్రయత్నం చేసి దారి మధ్యలోనే వదలి పారిపోయాడని, కాలనీవాసులు పేర్కొన్నారు. ఆ దొంగను పట్టుకొనాలనే చిత్తశుద్ధి పోలీసులకు ఉంటే మా వీధిలోని సీసీ కెమెరాలను పరిశీలించ గలరని వీధిలోని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో వరుసుగా దొంగతనాలు మితిమీరిపోతున్నాయని, వీటినిఅరికట్టేందుకు కనీసం గస్తీ పోలీసులను పెంచాలని కోరుతున్నారు.

నెల్లిపాకలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం

ఇంటింటా చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటో

పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలి

ఎంపీడీవో ఎల్. విజయదత్

నెల్లిపాకలో స్వచ్ఛ రథం ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీడీవో విజయదత్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు

ఎటపాక, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటోను మంగళవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎల్. విజయదత్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయదత్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య పరిరక్షణ కేవలం అధికారుల బాధ్యతే కాదని, ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే గ్రామాలు స్వచ్ఛంగా మారుతాయని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు బాధ్యతగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. సేకరించిన చెత్తను ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం (ఎస్‌డబ్ల్యూపీసీ)కి తరలించి శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేస్తామని వివరించారు. తడి చెత్త ద్వారా సేంద్రియ వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయడంతో పాటు, సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ-సైక్లింగ్ ప్రక్రియకు పంపనున్నట్లు వెల్లడించారు. తద్వారా గ్రామంలో చెత్త సమస్య సమూలంగా తగ్గడంతో పాటు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నెల్లిపాక గ్రామానికి స్వచ్ఛ రథం మంజూరు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వాహనం మంజూరులో విశేష కృషి చేసిన మాజీ స్మార్ట్ విలేజ్ పార్టనర్ నలజాల శంకరరావుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యప్రసాద్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతగిరి ఐసీ.డీ.ఎస్ పీ.ఓ ఎన్. సుగుణ

అనంతగిరి మండలం. ఆగస్టు 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనిఇందులో భాగంగానే జ్ఞాన జ్యోతి రెండో విడత శిక్షణా తరగతులను విజయవంతంగా నిర్వహించినట్లు అనంతగిరి ఐ.సీ.డీ.ఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎన్.సుగుణ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల-1 లో గత ఆరు రోజులుగా జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన మొత్తం 250. మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారని సి.డి.పి.ఓ ఎన్. సుగుణ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలను పటిష్టమైన ప్రీ-స్కూల్స్ తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో ఈ తరగతులు నిర్వహించినట్లు పీఓ వివరించారు. ముఖ్యంగా అంగన్వాడీ పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారం, రక్షణ, సంరక్షణలతో పాటు విద్యా బోధనలో డిజిటల్ సాధనాల వినియోగంపై కార్యకర్తలకు నైపుణ్యాభివృద్ధి కల్పించామన్నారు. 'ఆధార్ శిలనవ చేతన వంటి వినూత్న కార్యక్రమాల అమలు బడికి పిల్లలను సన్నద్ధం చేయడం, వారి సర్వతోముఖాభివృద్ధిలో తల్లిదండ్రులను ఎలా

భాగస్వాములను చేయాలనే కీలక అంశాలపై నూతన ఒరవడిలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ అందించినట్లు ఆమె స్పష్టం చేశారు.ఆధునిక విద్యాబోధనపై కార్యకర్తల్లో పూర్తి అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. శిక్షణా కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కార్యకర్తలను మూడు వేర్వేరు గ్రూపులుగా విభజించి విద్యాశాఖ ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్ల తో బోధన సాగించినట్లు తెలిపారు.మొదటి బృందానికి శ్రీనివాసరావు, రెండో బృందానికి శివ,అలాగే మూడో బృందానికి దారకొండ మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి ఆధునిక బోధనా

పద్ధతులను వివరించారని పేర్కొన్నారు.ఈ 'జ్ఞాన జ్యోతి' కార్యక్రమంలో సూపర్వైజర్లు జి కృష్ణవేణి, సరస్వతి, సునీత,వరలక్ష్మి, లక్ష్మీదేవి, షకిల,సంతోషి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞాన జ్యోతి ఆరు రోజుల శిక్షణ పూర్తి

-సిడీపీవో పద్మావతి ముగింపు సందర్భంగా జ్ఞాపికల అందజేత

--ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 141 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

--సిడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ..

కాకినాడ జిల్లా ఆగస్టు 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రత్తిపాడు,ఏలేశ్వరం మండలాలకు చెందిన 141 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన 'జ్ఞాన జ్యోతి' ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తయింది.సిడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ,సమగ్ర శిక్షణ విభాగాల సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రెండు, మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు మరింత నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తల్లో బోధనా నైపుణ్యాలను పెంపొందించడం,చిన్నారుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ శిక్షణ నిర్వహించారు.ఈ నెల 11, 12, 13 తేదీల్లో మొదటి విడతగా మూడు రోజుల శిక్షణ, 23, 24, 25 తేదీల్లో రెండో విడతగా మరో మూడు రోజుల శిక్షణను నిర్వహించారు. ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ప్రత్తిపాడు,ఏలేశ్వరం మండలాల్లో మొత్తం 141 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.ఎంపిక చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నివాసేతర విధానంలో శిక్షణ కొనసాగింది. చిన్నారుల ప్రాథమిక విద్య,అభ్యాసన సామర్థ్యాల పెంపు,పిల్లల సమగ్ర అభివృద్ధి, బోధనా పద్ధతులు,అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలపై శిక్షణ ఇచ్చారు.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలకు కార్యక్రమం ముగింపు సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల ఎంఈఓలు అబ్బాయి,వి రాజబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చక్రవేణి,ధర్మవరం, పెద్దనాపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ప్రత్తిపాడు మండలానికి చెందిన ఎస్‌జీటీ డీఆర్‌పీలు గణేష్,రమణ, రోహిణి,ఏలేశ్వరం మండలానికి చెందిన రాజు, నరేంద్ర, విజయకుమారి తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ అందించారు.

గోవిందరాజుల చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ

--ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

--వేగంగా కొనసాగుతున్న పూడికతీత,వాకింగ్ ట్రాక్,జిమ్ పరికరాల ఏర్పాటు

-- ఎమ్మెల్యే కృషితో గోవిందరాజుల చెరువుకు మహర్దశ

కాకినాడ జిల్లా ఆగస్టు 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని ప్రత్తిపాడు గ్రామంలో గోవిందరాజుల చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా స్వయంగా పరిశీలించారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.50 లక్షల నిధులతో చెరువులో పూడికతీత,గట్టు బలోపేతం,వాకింగ్ ట్రాక్,జిమ్ పరికరాల ఏర్పాటు తదితర పనులు చేపడుతున్నారు.మంగళవారం చెరువు వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.జేసీబీలు,ట్రాక్టర్లతో చేపడుతున్న పూడికతీత పనులతో పాటు వాకింగ్ ట్రాక్,ప్రజలకు ఏర్పాటు చేస్తున్న జిమ్ పరికరాలను పరిశీలించారు.పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.త్వరలోనే చెరువు ఆధునికరణ పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి జ్యోతుల పద్మరాజు, న్యాయవాదులు బొంగులూరి మధుబాబు, రాజాల చిట్టిబాబు, యువ నాయకులు మదినే దొరబాబు,శెట్టిబత్తుల వీరబాబు, అంబటి బుజ్జి, వెలుగుల నాని, శెట్టిబత్తుల నాని, చక్కపల్లి నవీన్, చెలంకూరి భాను, రావూరి తాతాజీతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

-- గిరిజన గ్రామాలైన పాండవులపాలెం,ఉలిగోగుల గ్రామాలకు నూతన అంగన్వాడీ కేంద్రాల మంజూరు..

--సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో కార్యక్రమం..

కాకినాడ జిల్లా ఆగస్టు 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) ప్రత్తిపాడు మండలంలోని గిరిజన గ్రామాలైన పాండవులపాలెం ఉలిగోగుల గ్రామాల్లో నూతనంగా మంజూరు కాబడిన అంగన్వాడీ కేంద్రాలను జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభతో పాటు ప్రముఖులకు ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం–శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ధర్తి అభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో భాగంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ చిన్నారులకు బాల్య దశ నుంచే మెరుగైన విద్య,పోషకాహారం,ఆరోగ్య సంరక్షణ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల్లో విద్యాభ్యాసానికి పునాది పడటంతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్య,వైద్యం,మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలను ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడం ద్వారా చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.అలాగే సిడిపివో పద్మావతి మాట్లాడుతూ ప్రత్తిపాడు,శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆరు నూతన అంగనవాడి కేంద్రాలు గిరిజన గ్రామాలకు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు మంతెన వెంకటరమణ,చక్కపల్లి మందేశ్వరరావు,లొండ లోవరాజు, నిమ్మల రాంబాబు,చీకట్ల నాని,హరిదాసుల శివ,హరిదాసుల గంగ గొంప రామకృష్ణ, శీరం శ్రీను,నిమ్మల అప్పారావు, అప్పారావు, పాపారావు,జంగమయ్య,ఎంఈవో వి రాజబాబు, ఐసీడీఎస్ అధికారులు, సూపర్వైజర్ చక్రవేణి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

112 మంది లబ్ధిదారులకు రూ.71.92 లక్షల సాయం

బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్,అండగా నిలుస్తోందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 112 మంది లబ్ధిదారులకు రూ.71,92,793 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అనారోగ్యంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో వైద్యం కోసం ఏ పేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ అర్హులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలో బాపట్ల మండలానికి 39 మందికి రూ.21.16 లక్షలు, బాపట్ల పట్టణానికి 22 మందికి రూ.12.53 లక్షలు, పిట్టలవానిపాలెం మండలానికి 24 మందికి రూ.20.49 లక్షలు, కర్లపాలెం మండలానికి 27 మందికి రూ.17.74 లక్షలు మంజూరయ్యాయి. మొత్తం 112 మంది లబ్ధిదారులకు రూ.71.92 లక్షల ఆర్థిక సాయం అందింది.

మహిళలు అన్ని రంగాలలో విశేష ప్రతిభను కనబరుస్తున్నారు

కళాశాల ప్రిన్సిపాల్ కె రత్న మాణిక్యం.

పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 25, మహిళలు విద్య, వైద్యం, విజ్ఞానం, సాంకేతికత, రాజకీయాలు, క్రీడలు తదితర అన్ని రంగాల్లో విశేష ప్రతిభను కనబరుస్తున్నారని స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె రత్న మాణిక్యం పేర్కొన్నారు. స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం, మదర్ థెరిస్సా జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు ముందుగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ బి కె వి రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ప్రిన్సిపాల్ కె రత్న మాణిక్యం మాట్లాడుతూ, మహిళలకు సమాజంలో సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల సాధికారతతోనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మదర్ థెరిస్సా ప్రపంచానికి ప్రేమ, కరుణల గూర్చి నిజమైన అర్థాన్ని నేర్పిన మహోన్నత వ్యక్తి అని ప్రిన్సిపాల్ కొనియాడారు. విద్యార్థులు కేవలం అక్షరజ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజంలో వెనుకబడిన వారికి తోడుగా నిలిచే సేవా నిరతిని, నైతిక విలువలను తమ జీవితాల్లో అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మదర్ థెరిస్సా వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి జి సుమలత ప్రసంగిస్తూ, సమాజ సేవకు మదర్ థెరిస్సా చేసిన త్యాగాలు చిరస్మరణీయం అని, ఆమె సేవా తత్పరతను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం,కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బూసి వెంకటస్వామి సమాజంలోని నిరుపేదలకు తమ వంతు సహాయం అందిస్తామని విద్యార్థులందరిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు శ్రీమతి ఆశాజ్యోతి ,స్వర్ణలత ,కంప్యూటర్ అధ్యాపకులు మాధురి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భీమవరం జిల్లా డీ,ఆర్,ఓ,గా గ్లోరియా బాధ్యతల స్వీకరణ

భీమవరం ఆగస్టు 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి) జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్ఓ) పి. గ్లోరియా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.జిల్లాలో రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారుల మధ్య సమన్వయం కీలకమని ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా రెవెన్యూ యంత్రాంగం కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని డీఆర్ఓ గ్లోరియాను కలెక్టర్ కోరారు. జిల్లా రెవెన్యూ వ్యవస్థలో సమన్వయంతో పనిచేస్తూ పరిపాలనా సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని డీఆర్ఓ గ్లోరియా తెలిపారు.

ఎల్.ఓ.సీ అందజేసిన ఎమ్మెల్యే వసంత...!!

జి.కొండూరు :(ఆగస్టు 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మంగళవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఇబ్రహీంపట్నంకు చెందిన పల్నాటి సూర్యనారాయణ కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1,53,796 విలువైన ఎల్.ఓ.సీని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. తమ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి పల్నాటి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పల్నాటి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతపై కలెక్టర్ ఫోకస్

బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)ఎపర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ విధానం అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.హోటళ్లు, రిసార్ట్స్‌లో మరుగుదొడ్ల పరిశుభ్రత, తాగునీరు, వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి నిర్వహణ, హైజీన్ ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలని, రిసార్ట్స్ వద్ద లైఫ్ జాకెట్లు, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు, ముఖ్యంగా మాంసాహారం తాజాగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నిబంధనలను సమర్థంగా పాటించే హోటళ్లు రిసార్ట్స్‌కు ఫైవ్, త్రీ, టూ, వన్ లీఫ్ రేటింగ్‌లు అందజేస్తామని తెలిపారు. పర్యాటకులకు మెరుగైన సేవలు అందిస్తే రేటింగ్ పెరుగుతుందని పేర్కొన్నారు. బే ఆఫ్ బాపట్ల వెబ్‌సైట్‌లో హోటళ్లు, రిసార్ట్స్ వివరాలను పొందుపరచనున్నట్లు తెలిపారు. మండల, గ్రామస్థాయి కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, పర్యాటక శాఖ అధికారి బెనహర్, జడ్పీ అధికారులు, డీపీఓ ప్రభాకర్‌రావు, హోటళ్లు, రిసార్ట్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

- **విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తు పరిశీలిస్తున్న అధికార యంత్రాంగం**
- **29 పంచాయతీల్లో ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి**
- **మ్యాపింగ్‌పై అధికారుల పర్యవేక్షణ**

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ : 2026 ఇంటింటా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుత ఓటర్ల జాబితాను 2022 నాటి డేటాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను పొందూరు మండలంలో అధికారులు పారదర్శకంగా నిర్వహిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2026 ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, పునరావృత నమోదులు లేకుండా చూడటంతో పాటు అర్హులైన ప్రతి ఓటరుపేరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.పొందూరు మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు మంగళవారం నాడు ఎమ్మార్వో వెంకటేష్ రామానుజుల,డి .టి సుధీర్ పొందూరు లో, ఎంపీడీఓ ఎస్ వాసుదేవ రావు లోలుగు గ్రామంలో , ఎంపీడీఓ పొందూరు సింహాచలం మూడు బృందాలుగా విస్తృతంగా పలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఆయా బృందాలు గ్రామాల వారీగా పర్యటిస్తూ ఓటర్ల వివరాలను పరిశీలించడంతో పాటు మ్యాపింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.ప్రస్తుతం అధికారులు చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియలో ఓటర్ల నివాస ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలు, కుటుంబ వివరాలు తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా, అనర్హులు లేదా పునరావృత నమోదులు ఉంటే వాటిని గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా కీలకమైనందున సవరణ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

భద్రతపై విద్యార్థులకు పోలీసుల సందేశం

బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) రోడ్డు మీద మన జాగ్రత్తే మనకు రక్షణగా నిలుస్తుందని బాపట్ల టౌన్ పోలీసులు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాలు, టౌన్ సీఐ రాంబాబు సూచనల మేరకు సూర్యలంక రోడ్డులోని వివేక హైస్కూల్‌లో మహిళా ఎస్ఐ నస్రిన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ప్రాధాన్యత, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై విద్యార్థులకు వివరించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంటుందని సూచించారు. విద్యార్థులు తాము పాటించడంతో పాటు కుటుంబ సభ్యులు కూడా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని కోరారు.మహిళలు, బాలికల భద్రత కోసం అందుబాటులో ఉన్న శక్తి యాప్ వినియోగంపై కూడా ఎస్ఐ నస్రిన్ అవగాహన కల్పించారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న భద్రతా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కుటుంబరావు నాయక్, మహిళా కానిస్టేబుల్ నారాయణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుమ్మల బాబుపై ఆరోపణలకు ఆధారాలేవి?.. గొర్లి నాగేశ్వరావు ప్రశ్న....

బాబుపై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం...

ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదు...

శంఖవరం: ఆగస్టు 25 (ప్రజా జ్యోతిన్యూస్) జనసేన పార్టీ నాయకుడు తుమ్మల రామస్వామి (బాబు)పై ఇటీవల వస్తున్న ఆరోపణలు, సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు విజయవాడ డివిజన్ రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరావు తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులు, కష్టనష్టాలను ఎదుర్కొంటూ పార్టీ బలోపేతానికి తుమ్మల రామస్వామి బాబు క్రమశిక్షణతో పనిచేశారని నాగేశ్వరావు తెలిపారు. ఆయన నిబద్ధత, నాయకత్వ సామర్థ్యం, పార్టీ పట్ల విశ్వాసాన్ని గుర్తించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పలు కీలక బాధ్యతలను అప్పగించారని చెప్పారు.కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడిగా, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా, పార్టీ ఐదుగురు సభ్యుల కోర్ కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా తుమ్మల రామస్వామికి బాధ్యతలు అప్పగించిన విషయాన్ని నాగేశ్వరావు గుర్తుచేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సహకార రంగాన్ని రైతులకు మరింత చేరువ చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు.తుమ్మల బాబు రాజకీయంగా ఎదుగుతున్న తీరు, పార్టీ శ్రేణుల్లో ఆయనకు లభిస్తున్న ఆదరణను కొందరు జీర్ణించుకోలేక దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని నాగేశ్వరావు ఆరోపించారు. స్వపక్షంలోనే ఉంటూ ఒకలా, కూటమిలోని రాజకీయ ప్రత్యర్థులతో మరోలా వ్యవహరిస్తూ పార్టీ శ్రేణుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.ఏదైనా వ్యక్తిపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు వాటికి సంబంధించి వాస్తవ ఆధారాలు, అధికారిక పత్రాలు ఉంటే వాటిని ప్రజల ముందుంచాలని, కేవలం వార్తా కథనాలు లేదా సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ప్రచారాన్ని ఆధారంగా చేసుకుని వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం బాధ్యతా రాహిత్యమని ఆయన పేర్కొన్నారు. ఆరోపణలు నిజమా కాదా అన్నది నిష్పాక్షిక విచారణ ద్వారా తేలాల్సిన అంశమని స్పష్టం చేశారు.అవినీతి లేదా అక్రమాలకు సంబంధించి ఎవరి మీదైనా ఆరోపణలు ఉంటే సంబంధిత అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని నాగేశ్వరావు కోరారు. విచారణకు ముందే ఒక వ్యక్తిని దోషిగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. తుమ్మల బాబుపై జరుగుతున్న ప్రచారం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, రాజకీయంగా సమాధానం చెప్పలేని వారు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. జనసేన పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన నాయకుడి మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను పార్టీ శ్రేణులు సహించబోవని హెచ్చరించారు. తుమ్మల రామస్వామి బాబు ఎప్పుడూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తున్న నాయకుడని నాగేశ్వరావు తెలిపారు. సహకార రంగంలో రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా పనిచేయాల్సిన సమయంలో వ్యక్తిగత ఆరోపణలు, రాజకీయ వివాదాలతో ఆయనను ఇబ్బందులకు గురిచేయడం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని అన్నారు. కూటమి పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు, జనసేన శ్రేణుల్లో అనుమానాలు రేకెత్తించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని కార్యకర్తలు, ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే ఏ అంశంపైనైనా స్పందించాలని సూచించారు.ఆధారాలు లేకుండా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న వారిపై, వాటి వెనుక ఉన్న వ్యక్తులపై అవసరమైన చట్టపరమైన, రాజకీయ చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని నాగేశ్వరావు తెలిపారు. తుమ్మల బాబు ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలకు ప్రజాక్షేత్రంలోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నమ్మకాన్ని సంపాదించుకున్న నాయకుడిగా తుమ్మల బాబు తన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతారని, ఎన్ని దుష్ప్రచారాలు జరిగినా జనసేన పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలను ప్రజలు గుర్తిస్తారని గొర్లి నాగేశ్వరావు పేర్కొన్నారు.

శాస్త్రీయ సాగుతో అధిక దిగుబడులు.. నీటి పొదుపుతో రైతులకు మేలు...!!

ఎమ్మెల్యే వసంత...!!

జి.కొండూరు :(ఆగస్టు 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మైలవరంలోని యస్. యస్. కన్వెన్షన్ వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.రైతులకు ఉపయోగకరంగా విజ్ఞాన ప్రదర్శన కిసాన్ మేళాలో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి, వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వివిధ పంటల శాస్త్రీయ సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, నూతన సాంకేతిక పద్ధతులు, విత్తనాల ఎంపిక, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. వ్యవసాయంతో పాటు పాడి, పశు పోషణ, ఉద్యానవన రంగాల్లో ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలను కూడా అధికారులు వివరించారు.

సేంద్రియ సాగుపై ప్రత్యేక అవగాహన

కిసాన్ మేళాలో సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడే సేంద్రియ పద్ధతులను రైతులు ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగుచేసి మంచి ఫలితాలు సాధించిన రైతులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

వాతావరణ మార్పుల నేపథ్యంలో పంటలపై ఎల్నినో ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు సమయాల్లో మార్పులు, నీటి వినియోగంలో పొదుపు, పంటల సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించుకోవచ్చని నిపుణులు వివరించారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, అనుబంధ శాఖల ప్రతినిధులతో రైతులు ముఖాముఖిగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో వినియోగించుకోవడంతో పాటు శాస్త్రీయ, సేంద్రియ సాగు పద్ధతులను పాటించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.రైతులకు అవసరమైన విజ్ఞానం, సాంకేతికతను ఒకే వేదికపై అందించిన కిసాన్ మేళా--2026 రైతులకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .

రూ.60 లక్షలతో జి.కొండూరు--కొత్తూరు రహదారి అభివృద్ధి.

900 మీటర్ల మేర నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన.

జి.కొండూరు :(ఆగస్టు 25,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మైలవరం నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. జి.కొండూరు నుంచి కొత్తూరు వరకు 900 మీటర్ల పొడవునా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్ట్ నుంచి మంజూరైన రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన రహదారి నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జి.కొండూరు--కొత్తూరు మార్గంలో రహదారి నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. త్వరలోనే జి.కొండూరు స్మశానవాటికకు వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు.ప్రజల రోజువారీ అవసరాలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన రహదారులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా - శక్తి యాప్

బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్‌పై మహిళలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు హెడ్‌క్వార్టర్స్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో జమ్ములపాలెం ఫ్లైఓవర్ సమీపంలోని నారాయణ స్కూల్‌లో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ సుబ్బారావు సూచనల మేరకు మహిళా ఎస్ఐ చంద్రావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శక్తి యాప్ ద్వారా అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం, ఫిర్యాదులు నమోదు చేసే ప్రక్రియ, యాప్ ఉపయోగాలను వివరించారు. మహిళలు, విద్యార్థులు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.మహిళలు, బాలికల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని, శక్తి యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో శక్తి టీమ్ సిబ్బంది వేణు, స్వప్న, జానకి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ముగిసిన అంగన్వాడీ కార్యకర్తల 'జ్ఞాన జ్యోతి' శిక్షణ

కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఐసిడిఎస్ , విద్యాశాఖ, సెర్ప్ , మరియు ప్రథమ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న 'జ్ఞాన జ్యోతి' శిక్షణా కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగబాబు, శ్రీకాంతి, బాపిరాజులు పాల్గొని కార్యకర్తలకు తుది విడత శిక్షణను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరు రోజుల పాటు తీసుకున్న ఈ శిక్షణను అంగన్వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఉపయోగించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల సమగ్ర శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులను, స్థానిక సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ ఐసిడిఎస్ వ్యవస్థ ఉన్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వారు సూచించారు. చిన్నారి పిల్లలను భావితరాల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మానసదేవి, దేవకుమారితో పాటు మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయం భూములు పై ఆరా తీసిన దేవాదాయ శాఖ అధికారులు.

వీరబల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతివీరబల్లి మండలంలోని మట్లి పంచాయతీలో మాండవ్య నదిన ఒడ్డున వెలసిన అతి పురాతనమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయం యొక్క భూములపై మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు ఈవో దేవదాస్ ఆరాదీశారు. ఆయన ఉదయం దేవాలయాన్ని సందర్శించి స్వామి దర్శనం చేసుకుని చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన గ్రామస్థులతో దేవాలయం యొక్క భూములను వాటి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించడం జరిగింది. మట్లి పంచాయతీలో ఈ భూములు కొందరు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయని అవి తిరిగి దేవాదాయ శాఖకు అప్పజెప్పాలని మట్లి పెద్దూరు కస్పా కు చెందిన నరేంద్ర నాయుడు అధికారులకు తెలపడం జరిగింది. దాదాపు 400 ఎకరాలు ఈ గుడికి సంబంధించిన భూములు ఉన్నాయని వాటిని తిరిగి దేవాలయానికి అప్పజెప్పాలని ఆయన కోరారు. సంబంధించిన రికార్డులను సర్వే నెంబర్ల ప్రకారం రికార్డులను వెలికి తీసి అధికారులకు చూపించడం జరిగింది. ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు. క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించి ఉన్నతస్థాయి అధికారులకు ఈ సమస్యలను తీసుకెళ్తానని ఈవో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాకులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు వివాదంపై స్పందించిన ఎమ్మెల్యే విచారణకు ఆదేశం

తాళ్లపూడి, ఆగస్టు 25, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలం అనంతం వారి వీధిలో సిమెంట్ రోడ్డు వేశారు అనే వార్తలపై స్పందించిన కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. గురువారం సిమెంట్ రోడ్డు వేసిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు ఈ రోడ్డు ఎవరు వేశారు అనుమతులు ఉన్నాయా లేదా అని పి ఆర్ డి ఈ అధికారులను ఎంక్వయిరీ చెయ్యమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అసలు నిధులు ఏ రోడ్డుకు వచ్చాయి ఏ రోడ్డు నిర్మించారు అనేదానిపై పూర్తి సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని, అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు

గనుల రవాణాను వెంటనే ఆపాలంటూ మట్లి గ్రామస్తులు

వీరబల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతి మండల పరిధిలో మట్లి పంచాయతీలో మాండవ్య ఒడ్డున వెలిసిన కోదండ రామస్వామి దేవాలయం వెలిసిన నల్ల గుట్టలో నిలువైన ఉన్నకనులను నల్లరాతిని గత కొన్ని సంవత్సరాల నుండి రాత్రి వేళల్లో తరలించడం జరుగుతున్నది. అయితే గనులు తీయడానికి ఉపయోగించిన నల్లమందు నాట్లు వలన దేవాలయము దెబ్బతింటున్నదని గ్రామస్తులు వాపోతున్నారు. మంగళవారం దేవాలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారి అయిన ఈవో దేవదాసు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడం జరిగింది. ఇప్పటికే దేవాలయం పది మీటర్ల దూరం సమీపంలో రాలను నాట్లు పెట్టి పేల్చడంతో దేవాలయం పూర్తిగా దెబ్బ తినడమే కాకుండా గోడలు సీలిపోతున్నాయని వీటిని వెంటనే ఆపాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించిన కాంట్రాక్టర్ ను ఫోన్లు ద్వారా సమాచారం అడిగి తెలుసుకునగా మాకు మైనింగ్ అధికారులు 20 సంవత్సరాలు లీజుకు ఇచ్చారని అందుకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించడం కూడా జరిగిందని కాంట్రాక్టర్ తెలిపారు. ఆపకపోతే అతి పురాతనమైన దేవాలయం దెబ్బతింటుందని గ్రామస్తులంతా తిరగబడి మైనింగ్ పనులను ఆపడం జరిగింది. అక్కడికి వచ్చిన ప్రజలు ఈ మైనింగ్ పనులు ఆపాలంటూ పంచాయతీ విఆర్ఓ కు రాతపూర్వకంగా రాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కులాల వారీగా ఓటర్ల జాబితా తయారు

- ఓటరు జాబితాలో కులానికి సంబంధించి అభ్యంతరాలు ఉన్నవారు ఈ నెల 28 తేదీలోగా పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలి

- ఈ.ఓ పొన్నాడ జగదీష్

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల వివరాలను మరింత స్పష్టంగా అందుబాటులో ఉంచే క్రమంలో కులాల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించినట్లు ఈఓ పొన్నాడ జగదీష్ తెలిపారు. ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా పొరపాట్లు ఉన్నట్లయితే ఈ నెల 28 వ తేదీ లోగా పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.ఓటర్ల జాబితాలో ఎవరి కులం అయినా తప్పుగా నమోదు కావడం, వివరాల్లో మార్పులు ఉండటం వంటి అంశాలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణల కోసం పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని ఈఓ జగదీష్ సూచించారు.ఓటర్ల వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితాను సరిచేయడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు అధికారులకు సహకరించి తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మిరప మరియు ఇతర కూరగాయ పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

పెద్ద కడబూరు, ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి): రంగాపురం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి ఆధ్వర్యంలో మిరప, టమోటా మరియు ఇతర కూరగాయ పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త డాక్టర్ కె. రామగోపాల్ చౌదరి, మండల ఉద్యానాధికారి అపర్ణ మరియు ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ రామగోపాల్ చౌదరి మాట్లాడుతూ, మిరపలో నేల ద్వారా వ్యాపించే తెగుళ్ల నివారణకు మాగిన పశువుల ఎరువుతో ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్, వేపపిండి కలిపి వినియోగించాలని, పొలం చుట్టూ జొన్న లేదా సజ్జను కంచె పంటగా సాగు చేయాలని సూచించారు. బంతి మొక్కలను నాటడం ద్వారా నులిపురుగులు, వేరుపురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. బీర, కాకర వంటి తీగజాతి కూరగాయల్లో రసంపీల్చే పురుగుల నివారణకు వేప ఆధారిత మందులను వినియోగించాలని, టమోటాలో బ్యాక్టీరియల్ విల్ట్ మరియు ఇతర తెగుళ్ల నివారణకు జీవ నియంత్రణ పద్ధతులు, అనుమతించబడిన కాపర్ ఆధారిత మందులను సూచించిన విధంగా ఉపయోగించాలని తెలిపారు. మండల ఉద్యానాధికారి అపర్ణ ఉద్యాన శాఖ ద్వారా అమలులో ఉన్న ఫార్మ్ పాండ్, వీడ్ మ్యాట్, షేడ్ నెట్, ట్రెల్లిస్, ఆయిల్‌పామ్ తదితర సబ్సిడీ పథకాల గురించి వివరించారు. ఆయిల్‌పామ్ ప్రతినిధి సుమన్ పాల్ ఆయిల్‌పామ్ సాగు, సబ్సిడీలు, దిగుబడి మరియు మొదటి మూడు సంవత్సరాల్లో అంతరపంటల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డోన్ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే కోట్ల కే సాధ్యం

బేతంచెర్లలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

బేతంచెర్ల:అగస్టు25(ప్రజా జ్యోతి) డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు బేతంచెర్ల టౌన్‌లోని 286వ బూత్ పరిధిలో బూత్ ఇన్‌చార్జి సాయి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ మండల కన్వీనర్, శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి ఎం. జాకీరుల్లా బేగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.క్లస్టర్ ఇన్‌చార్జి జాకీరుల్లా బేగ్ మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రావణకాష్ఠంగా మారిందని విమర్శించారు. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పరిమితం చేశారని అన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించగల సత్తా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డికి మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర పరిపాలన సుభిక్షంగా సాగుతోందని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడికి మద్దతుగా ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపిస్తామని ప్రజలు పేర్కొన్నారు. అలాగే డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని, ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు సాయి, గోపాలు, మద్దయ్య, దస్తగిరి ,విజయ్ కుమార్, బూత్ స్థాయి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు

రమేష్ రాజు 34 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించడంపై హర్షం వ్యక్తం

పోడూరులో బీసీ సంఘాల ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాజ్యోతి, (పోడూరు)- ఆగస్టు -25 : తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అంటేనే బీసీలు అని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్, సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బీసీలో ఉన్నతికి ఎనలేని కృషి చేశారని టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు అన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టసభల్లో శాసనం చేసిన సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోడూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, సీనియర్ నాయకులు రుద్రరాజు వరహాలరాజు, చిలుకూరి ప్రసాద్, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్ (కాశి), జనసేన గ్రామ అధ్యక్షుడు బొక్క గణపతి, బిజెపి గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బీసీలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందని బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. అందుకు కృతజ్ఞతగా బీసీలంతా భవిష్యత్తు కాలంలో టిడిపికి వెన్నుదన్నుగా ఉంటామని పతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ డైరెక్టర్ బండి సత్యనారాయణ, బీసీ నాయకులు తెలుగు యువత మండల అధ్యక్షుడు బొక్కా సూర్యనారాయణ, గ్రామ మాజీ ఉపసర్పంచి శీలబోయిన జయరామకృష్ణ, టిడిపి మండల యువ నాయకులు కంకటాల ఉదయ్ కృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ పట్నాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి హర్షవర్ధన్ కుటుంబానికి న్యాయం చేయండి

సాంఘిక సంక్షేమ శాఖ జేడీ లక్ష్మీ సుధా మేడం గారికి వినతిపత్రం అందజేసిన దళిత సంఘాల నాయకులు

ఆగస్టు 25 ప్రజా జ్యోతి న్యూస్ రాయల సీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :- విజయవాడలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ గారు కార్యాలయం నందు జెడి లక్ష్మీ సుధా మేడం గారికి వినతి పత్రం ఇచ్చి, దళిత సంఘాల నాయకులు నెరమెట్ల ఎల్లన్న, బండారు కుల్లాయప్ప, మీనుగా రామాంజనేయులు,మేడం గారితో మాట్లాడుతూ అనంతపురం జిల్లా సెట్టూరు మండలంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థి హర్షవర్ధన్, హాస్టల్ ప్రహరీ గోడ కూలి మృతి చెందాడు, మృతి సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ ఈ సంఘటనపై త్వరగా విచారణ చేయించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మరియు ప్రభుత్వ జీవో ప్రకారం స్వాంతన పథకం ప్రకారం మృతి చెందిన విద్యార్థికి ప్రభుత్వం ద్వారా 3 లక్షల రూపాయలు సహాయం వచ్చే విధంగా చొరవ చూపాలని, కుటుంబంలోని సభ్యులకు ఒకరికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. అందుకు మేడం గారు స్పందిస్తూ విద్యార్థి మృతి చాలా బాధాకరం, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సహాయాన్ని తప్పనిసరిగా అందిస్తామని మరియు ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా చొరవ చూపుతామని, ఇలాంటి సంఘటనలు సాంఘిక సంక్షేమ హాస్టల్లో జరగకుండా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా మేడం గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుల్లాయప్ప, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేరమెట్ల ఎల్లన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) ఆధ్వర్యంలో ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ జయంతి

ఆగస్టు 25 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :- అనంతపురం జిల్లా కేంద్రంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) ఆధ్వర్యంలో ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ గారి 108 వ జయంతిని నిర్వహించి, ఘనమైన నివాళులు అర్పించడం జరిగినది.రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నారాయణ నాయక్ గారు మాట్లాడుతూ మహనీయులు బిందేశ్వరి ప్రసాద్ (బి పి) మండల్ గారు 1918 ఆగస్టు 25న బీహార్ రాష్ట్రంలో జన్మించారు. బిపి మండల్ గారు సామాజిక సంస్కర్త. వారు ఎమ్మెల్యే గా, ఎంపీగాను మరియు ముఖ్యమంత్రి గానూ పనిచేసి, ప్రజలకు సేవ చేశారు. ఇతర వెనుకబడిన తరగతులు (ఓబిసి) మండల్ కమిషన్ చైర్మన్ గా పనిచేశారు. అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ (వి పి)సింగ్ గారు బీపీ మండల్ గారు సిఫారసు చేసిన వాటిలో ఓబీసీ లకు ఉద్యోగాలు మరియు విద్యాసంస్థల్లో 27% రిజర్వేషన్లను కల్పించారు.బీపీ మండల్ గారి ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగిస్తాం. సామాజిక న్యాయం వర్ధిల్లాలి. అను నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఇఎఫ్ జాతీయ అధ్యక్షులు. జి నాగభూషణం గారు రాష్ట్ర కో కన్వీనర్లు జి శ్రీనివాసులు గారు మావిటి శ్రీరాములు గారు పి జయ రాములు గారు డ్వామా రవి గారు రాయలసీమ కోకన్వీనర్లు ఏ నాగభూషణం గారు డి వరదరాజులు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ గారు రాజారావు గారు తదితరులు పాల్గొన్నారు.

నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి

వేలేరుపాడు : 25 ఆగస్ట్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) గోదావరి కి వరద ఉధృతి నెమ్మదిగా పెరుగుతుంది. ఎగువున కురుస్తున్న వర్షాలకు శబరి నది పెరగడం వలన వేలేరుపాడులోని గోదావరి నెమ్మదిగా పెరుగుతుంది, భద్రాచలం వద్ద గోదావరి మంగళవారం రాత్రి 7:00 గంటలకు 28అడుగులు ఉండగా వేలేరుపాడు మండలం లోని యడవల్లి వద్ద ఎద్దువాగు బ్రిడ్జి వరకు వరద చేరుకున్నది,నీటిమట్టం సుమారు పది అడుగులు పెరిగితే సుమారు 12 గ్రామాలకు రాకపోకలు ఆగిపోయే అవకాశం ఉంది. పోలవరం వద్ద 42 గేట్లను ఎత్తి నీటిని కిందకి వదిలినట్లు సమాచారం.

లక్ష్మీనారాయణ మృతికి డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నివాళి

రామాపురం ఆగస్టు 25 ప్రజా జ్యోతి రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ మేదరపల్లెలో మాజీ ఎంపీటీసీ బ్రహ్మయ్య సోదరుడు లక్ష్మీనారాయణ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల నిఘా

తప్పిపోయిన 80 ఏళ్ల వృద్ధురాలిని కాపాడిన రాయచోటి పోలీసులు

రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి రాయచోటిలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయ దర్శనానికి వచ్చి తప్పిపోయిన కర్ణాటకకు చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు గుర నింగవను రాయచోటి అర్బన్ పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదుతో ఇన్‌స్పెక్టర్ బి.వి. చలపతి ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆపరేటర్ సురేందర్ సీసీ ఫుటేజ్‌ను వేగంగా విశ్లేషించి ఆమె ఆచూకీ కనుగొన్నారు. సమయస్ఫూర్తితో పనిచేసిన సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ అభినందించారు.నేరాల నియంత్రణ, భద్రత కోసం ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.అత్యవసర సహాయం, సమాచారం కోసం రాయచోటి పోలీస్ నంబర్లు 9121100559, 9121100 560 లను సంప్రదించాలి.అని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా బి.పి. మండల్ 108వ జయంతి వేడుకలు

గోపవరం ఆగష్టు 25 ప్రజా జ్యోతి న్యూస్...,... బద్వేల్ లోని స్థానిక ఆర్టీసీ ప్రాంగణంలోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలోబి.పి మండల్ గారి 108వ జయంతి వేడుకలు మండల్ ఆశయసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు . కావేటి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా మాన్యశ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ గారి చిత్రపటానికి పుష్పమాల,వివిధ రకాలపుష్పాలతో నివాళు లర్పించారుకార్యక్రమం లో మహనీయుల ఆశయసాధనసమితి వ్యవస్థాపకులు బి. సి గురు మూర్తి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల నుంచి ఒక చదువుకున్న వ్యక్తి, తాను వచ్చిన సమాజం అభివృద్ధి కోసం నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేస్తే ఎలాంటి మార్పు సాధ్యమవుతుందో చూపించిన గొప్ప ఉదాహరణ .బీ.పీ. మండల్ జీవితం అన్నారు బిసిలకు రానున్న ఎన్నికలలో అధిక శాతం సీట్లిచ్చి పంచాయతీ, మున్సిపల్, కార్పోరేషన్ చైర్మెన్‌లు గా మరియూ అధిక శాతం వున్న బిసిలు 139కులాల లోని వారు చట్టసభలలో ప్రాతినిధ్యం వహించినపుడే బిపి మండల్,ఫూలే, అంబేద్కర్ గార్ల ఆశయాలు సిద్ధిస్తాయన్నారు. ఏపి నాయీబ్రాహ్మణకార్పోరేషన్ డైరెక్టర్ కొలవలి.వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర దేశ వ్యాప్తంగా నేడు బీ.పీ. మండల్ జయంతి సందర్భంగా ఆయన జీవితాన్ని, సామాజిక నిబద్ధతను, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకోవడం ఎంతో అవసరం. పదవులతోబాటుగా, ఆర్థిక, సామాజిక అధికార స్వావలంబన సాధించడమే బిపి మండల్ గారికి నిజమైన నివాళి అన్నారు.మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కావేటి. రమేష్ యాదవ్ మాట్లాడుతూ బీ.పీ. మండల్ బాల్యం, విద్యాభ్యాసం, ఉద్యోగ, రాజకీయపదవులు, సేవ తదితరఅంశాలు క్షుణ్ణంగా వివరించారు.బీ.పీ. మండల్ (బిందేశ్వరి ప్రసాద్ మండల్) 1918 ఆగస్టు 25న బీహార్‌లోని బనారస్‌లో ఒక సంపన్న జమీందారీ యాదవ కుటుంబంలో జన్మించారు. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగారు. మాధేపురాలో ప్రాథమిక విద్య, దర్భంగాలో ఉన్నత పాఠశాల విద్య, పాట్నా కాలేజీలో ఇంటర్మీడియట్ పై చదువులుకలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో చేరారు. విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోయినా, ఆయనలోని సామాజిక స్పృహ, ప్రజల పట్ల బాధ్యత, న్యాయం కోసం పోరాడే తత్వం మాత్రం ఆగిపోలేదు. 23 ఏళ్లకే ప్రజాజీవితంలోకి బీ.పీ. మండల్ తన 23వ ఏటనే జిల్లా కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. 1945--1951 మధ్యకాలంలో మాధేపురా డివిజన్‌లో జీతం తీసుకోకుండా" జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌గా పనిచేశారు. 1952లో మొదటిసారిగా శాసనసభ కు ఎన్నికయ్యారు ఎస్ఎస్పీ రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. 1967 --- రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపు 1967 ఎన్నికల్లో ఎస్ఎస్పీ అభ్యర్థుల ఎంపికలో మండల్ చేసిన కృషి, ఆయన నిర్వహించిన ప్రచారం ఆ పార్టీకి ఎంతో ఉపయోగపడింది. 1962లో కేవలం 7 స్థానాలు ఉన్న ఎస్ఎస్పీ 1967లో 69 స్థానాలకు పెరిగింది. మండల్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పటికీ రాష్ట్ర కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఆయన ఆరోగ్యశాఖమంత్రిగాపనిచేశారు. 1968 ఫిబ్రవరి 1న బీ.పీ. మండల్ బీహార్ రెండో బీసీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అవినీతిపై రాజీ లేని పోరాటం ఈ పరిణామంలో బీహార్‌లోని ఆధిపత్య వర్గాల గవర్నర్ పక్షపాత వైఖరి, మండల్ ప్రభుత్వానికి ఎదురైన అడ్డంకులు దేశ రాజకీయ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా నిలిచాయి. ప్రభుత్వ నిర్ణయాల్లో కులతత్వానికి తావుండకూడదు సోషిత్ దళ్ ఏర్పాటు 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ)ను స్థాపించారు. 1972లో తిరిగి శాసనసభకు ఎన్నికయ్యారు.1974లో శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో సాగుతున్న అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. తన రాజకీయ జీవితమంతా ఆయన సోషలిస్టు రాజకీయ ఆలోచనలకు కట్టుబడి పనిచేశారు మండల్ కమిషన్‌కు అధ్యక్షుడిగా 1979 జనవరి 1న జనతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో వెనుకబడిన తరగతుల కమిషన్‌కు బీ.పీ. మండల్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కమిషన్‌లో బీ.పీ. మండల్ ఛైర్మన్‌గా ఉండగా, ఆర్.ఆర్. భోలే, దేవాన్ మోహన్ లాల్, దీన బంధు సాహు, కే. సుబ్రహ్మణ్యం సభ్యులుగా, ఎస్.ఎస్. గిల్ సెక్రటరీగా ఉన్నారు. 1979 నవంబర్ 5న దీన బంధు సాహు ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆయన స్థానంలో ఎల్.ఆర్. నాయక్ సభ్యుడిగా చేరారు.కేవలం 11 నెలల్లో నివేదిక సిద్ధం చేయాల్సిన పరిస్థితి కమిషన్‌కు నివేదిక సమర్పించడానికి తొలుత కేవలం 11 నెలల సమయం మాత్రమే ఇచ్చారు. అంటే 1979 డిసెంబర్ 31 నాటికి నివేదిక అందజేయాల్సి ఉంది. 1979 మార్చి 21న అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఢిల్లీలో కమిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.కమిషన్ పూర్తిస్థాయి లో పని ప్రారంభించే సమయానికి 1979 ఆగస్టులో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం పడిపోయింది. దేశమంతా తిరిగి సమాచార సేకరణ ఆ సమయంలో దేశంలోని తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలు రద్దయ్యాయి. ఆ రాష్ట్రాల్లో తిరిగి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది.బీ.పీ. మండల్ అభ్యర్థన మేరకు కమిషన్ నివేదిక సమర్పించే గడువు మరో ఏడాది పొడిగించబడింది. కమిషన్ దేశమంతా పర్యటించింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రశ్నావళులు పంపించింది.సమయా భావం, అననుకూల పరిస్థితుల కారణంగా ఈశాన్య రాష్ట్రాలకు మాత్రం కమిషన్ వెళ్లలేకపోయింది. ఆరవ, ఏడవ లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, వివిధ రాష్ట్రాల శాసనసభ్యులు, ఉద్యమ సంస్థలు, వేలాది సామాజిక కార్యకర్తలు, సాధారణ ప్రజలు కమిషన్ ముందు తమ అభిప్రాయాలను వెల్లడించారు.కమిషన్ ఐఐఎం బెంగళూరు, సెన్సస్ రిజిస్ట్రార్ కార్యాలయం ఢిల్లీ, జేఎన్‌యూ,ఇతర విశ్వవిద్యాలయాలు, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబై వంటి సంస్థల నుంచి సమాచారం సేకరించింది.కమిషన్ నివేదిక ముసాయిదా తయారీలో సెక్రటరీ ఎస్.ఎస్. గిల్ కూడా ఎంతో శ్రమించారు. అనేక ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైనా భారత రాజ్యాంగ రచనలో బాబాసాహెబ్ అంబేద్కర్ పడిన శ్రమను గుర్తుచేసే విధంగా, రెండో జాతీయ ఓబీసీ కమిషన్ నివేదిక తయారీలో బీ.పీ. మండల్ గారు ఎంతో శ్రమించారు. బలహీన వర్గాల పట్ల నిబద్ధతే ఆయన బలం చివరకు 1980 డిసెంబర్ 31న బీ.పీ. మండల్ కమిషన్ ఓబీసీల కోసం చేయాల్సిన 40 సిఫార్సులతో తన నివేదికను అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి గారికి సమర్పించింది.అయితే అప్పటికే జనతా పార్టీ ప్రభుత్వం పడిపోవడంతో మండల్ కమిషన్ సిఫార్సుల అమలు వాయిదా పడింది. మండల్ సిఫార్సుల అమలు కోసం ఉద్యమం దేశవ్యాప్తంగా బీసీలు కలిసి మండల్ కమిషన్ నివేదికను అమలు చేయాలనే డిమాండ్‌తో 1981 సెప్టెంబర్ 11న నేషనల్ యూనియన్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించుకున్నారు.బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ దీనికి వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉన్నారు.మండల్ కమిషన్ నివేదికను అమలు చేయాలని కోరుతూ పెరియార్ ద్రావిడ

కజగం ఉద్యమ వారసుడు కే. వీరమణి దేశవ్యాప్తంగా వందకు పైగా సమావేశాలు నిర్వహించారు.1990 ఆగస్టు 7 చారిత్రాత్మక రోజు1990 ఆగస్టు 7 భారతదేశ సామాజిక న్యాయ చరిత్రలో ఒక కీలకమైన రోజు భారతదేశ తొలి బ్రాహ్మణేతర ప్రధానిగా పేర్కొనబడే వీ.పీ. సింగ్ తన జనతాదళ్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మండల్ కమిషన్ సిఫార్సుల అమలుకు నిర్ణయం తీసుకున్నారు.కాన్షీరాం గారు ఇచ్చిన మండల్ అమలు కరో యా కుర్సీ ఖాళీ కరో అనే నినాదం కూడా ఆ కాలంలో దేశవ్యాప్తంగా సామాజిక న్యాయ ఉద్యమానికి బలమైన స్వరం ఇచ్చింది.1990 ఆగస్టు 7న పార్లమెంట్‌లో మండల్ కమిషన్ సూచించిన 40 సిఫార్సుల్లో ఒకటైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయాన్ని వీ.పీ. సింగ్ ప్రభుత్వం ప్రకటించింది.ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న కొందరు మద్దతు ఉపసంహరించుకోవడంతో వీ.పీ. సింగ్ ప్రభుత్వం పడిపోయింది.అయినప్పటికీ మండల్ కమిషన్ సిఫార్సుల అమలు కోసం జరిగిన ఉద్యమం భారత సామాజిక న్యాయ చరిత్రలో ఒక గొప్ప మలుపుగా నిలిచింది.ప్రతి సంవత్సరం ఆగస్టు 7ను మండల్ డే గా నిర్వహిస్తూ మండల్ కమిషన్ స్ఫూర్తిని గుర్తుచేసుకుంటున్నాం.బీ.పీ. మండల్ తన 61వ ఏట క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఆయన జీవితం నేటి సామాజిక ఉద్యమకారులకు కూడా ఒక గొప్ప ఆదర్శం.తాను నమ్మిన విలువలకు జీవితాంతం కట్టుబడి, పదవుల కోసం రాజీపడకుండా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పనిచేసిన గొప్ప సోషలిస్టు యోధుడు బీ.పీ. మండల్.చివరి వరకు సామాజిక న్యాయం కోసం.1982 ఏప్రిల్ 13న పాట్నాలో మరణించే వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి జీవించారు.బీసీలు విద్య, ఉద్యోగం, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటా పొందేలా, మండల్ కమిషన్‌లోని మిగిలిన సిఫార్సులు కూడా అమలు అయ్యేలా ఉద్యమించి సాధించడమే బీ.పీ. మండల్‌కు మనం అందించే నిజమైన నివాళి.భారతరత్న ఇవ్వాలి మిగిలిన సిఫార్సులు అమలు చేయాలి భారత ప్రభుత్వం అప్పటివరకు ఉద్దేశపూర్వకంగా విస్మరించిన నవభారత నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారికి 1991లో ఆయన శతజయంతి సందర్భంగా అప్పటి జనతాదళ్ ప్రభుత్వం "భారతరత్న" పురస్కారాన్ని ప్రకటించింది అదే విధంగా భారత ఓబీసీ సమాజానికి మహనీయుడైన బీ.పీ. మండల్ గారిని కూడా కేంద్ర ప్రభుత్వం గుర్తించి "భారతరత్న"తో గౌరవించాలి.అలాగే మండల్ కమిషన్‌లోని మిగిలిన 39 సిఫార్సులను కూడా పూర్తి స్థాయిలో అమలు చేయడమే మండల్ గారికి నిజమైన నివాళి అన్నారుఈ కార్యక్రమంలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గంటా.వెంకటయ్య అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సత్తార్ ఆవాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్వర్ భాష సంఘమిత్ర స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ సుద్దల పెంచలయ్య పార్టీ నాయకులు ఖాదర్ భాష దీజ్ పార్టీ బద్వేలు యూత్ కన్వీనర్ నరేంద్ర ఆవాజ్ సబ్యులు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డికి రాఖీ కట్టిన నైరుతి రెడ్డి

గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిసిన మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డి, తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి కుమార్తె నైరుతిరెడ్డి, ఆదోని యువ నాయకులు మనోజ్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి నైరుతిరెడ్డి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని ఆత్మీయంగా జరుపుకున్నారు. అనంత రం పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో చర్చించారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, రాబోయే రాజకీయ పరిణామాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు.

పండుగలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవాలి-పెద్దాపురం డీఎస్పీ తిలక్

కాకినాడ జిల్లా ఆగస్టు 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) పండుగలను ప్రశాంతంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవాలని పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ సూచించారు.బుధవారం పెద్దాపురం,సామర్లకోట పట్టణాల్లో నిర్వహించనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా సామర్లకోట పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం పెద్దలు,నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ తిలక్ మాట్లాడుతూ మిలాద్-ఉన్-నబీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.పెద్దలు,పండుగ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండుగను నిర్వహిస్తామని ముస్లిం పెద్దలు,సోదరులు హామీ ఇచ్చారు.పండుగ సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరగా,తప్పనిసరిగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ హామీ ఇచ్చారు.పోలీసు శాఖ తరపున మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో పెద్దాపురం, సామర్లకోట సీఐలు వైఆర్‌కే శ్రీనివాస్,ఆళ్ల కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు ఘన సన్మానం

ఎమ్మిగనూరు నీటి ప్రాజెక్టులు, అభివృద్ధిపై ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి చర్చలు

ఎమ్మిగనూరు, ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి): స్థానిక పట్టం లో ర్‌డబి గెస్ట్ హౌస్‌లో కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు , రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ , కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి , కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు గుడిసె ఆదికృష్ణమ్మ, టీడీపీ ప్రతినిధులను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మంత్రులు, ముఖ్య నాయకులతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని సాగునీరు, తాగునీరు, నీటి ప్రాజెక్టులు మరియు వాటి పురోగతిపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ రైతులకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.అనంతరం 'రెండేళ్ల న డి ఏ ప్రభుత్వం నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం, సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్) ప్రక్రియ ప్రస్తుత పరిస్థితి, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళిక, పార్టీ కార్యక్రమాలపై నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం మంత్రులు, ఎంపీ, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంత్రాలయం చేరుకుని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికలపై బద్వేల్ అర్బన్ సీఐ సమీక్ష

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బంది, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. ఎన్నికల సమయంలో సిబ్బంది నిర్వహించాల్సిన విధులు, పాటించాల్సిన నియమ నిబంధనలపై సీఐ రామకృష్ణ పలు సూచనలు చేశారు. అలాగే, పోలీస్ సిబ్బందితో పాటు వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బద్వేల్ అర్బన్ ఎస్ఐలు జయ రాములు, రంగారావు, పోలీస్ సిబ్బంది మరియు మున్సిపాలిటీ పరిధిలోని వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ ఐడి తప్పనిసరి ఏవో అమర్నాథ్ రెడ్డి

దువ్వూరు,ఆగస్టు25 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గోపులాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు 11 అంకెల విశిష్ట సంఖ్య కలిగి అనగా ఫార్మర్ ఐడి ఉండాలని.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి ఈ ఫార్మర్ ఐడి సంఖ్య తప్పనిసరి అని కావున రైతులందరూ తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం నమోదు చేసుకోవాలని తెలియజేశారు.కేసీ కెనాల్ కింద ప్రత్యామ్నాయ పంటలు అనగా మినుము జొన్న పెసర తదితర పంటలు సాగు చేసుకోవాలని ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముఖ్యంగా మినుము,జొన్న సబ్సిడీ పై పంపిణీ చేయుటకు ఉన్నతాధికారులకు నివేదించడం జరిగిందని. మంజూరైన వెంటనే రైతులకు సబ్సిడీ పైన విత్తనాలు పంపిణీ చేస్తామని తెలియజేశారు.పిఎండిఎస్ అనగా 3 మాంసం డ్రై సోయింగ్ ద్వారా 30 రకాల విత్తనాలు 15 కేజీలు ఎకరానికి బీడు భూముల్లో

వేసుకోవాలని వర్షానికి ఆ విత్తనాలు మూలకెత్తి సకాలంలో వర్షం పడితే పంట చేతికి వచ్చే అవకాశం ఉందని లేకపోతే పశువుల మేతకు గాని పచ్చి రొట్ట ఎరువుగా భూమి లో కలియదునుతే భూసారం పెరుగుతుందని తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఫరీదా మరియు రైతులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు జరుపుకున్న ప్రపంచ మానవ హక్కుల వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ కాసుల కోనయ్య



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు ప్రజాసేవే తన ఊపిరిగా ప్రపంచంలో ప్రతి ఒక్కరికి హక్కుల పై అవగాహన కల్పించే లక్ష్యంగా కార్యచరణ రూపొందించుకొని ఆయనతోపాటు వేలాది మందిని సన్మార్గంలో నడిపిస్తున్న ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు మరియు జాతీయ చైర్మన్ .కసాల కోనయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గ్రా కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆయన యొక్క ఊపిరిగా భావించి గ్రాసంస్థ అభివృద్ధి కోసం నిర్విరామ కృషి చేస్తున్నటువంటి మన జాతీయ చైర్మన్ కి గ్రా సంస్థ తరపున మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను ,అష్టైశ్వర్యాలను, భోగభాగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

జాతీయ ప్రధాన కార్యదర్శి

పత్తిపాటి సురేష్ కుమార్

పామిడి మండల చైర్మన్ సుబ్రహ్మణ్యం ఆచారి. సరస్వతి

కొండాకు రేవంత్ షాక్...

వరంగల్ : మంత్రి కొండా సురేఖకు సంబంధించిన రాష్ట్రంలో పరిణామాలు తీవ్ర ఆసక్తిని రేపుతున్నాయి. కొండా సురేఖకు చెందిన పర్యావరణ, అటవీ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారుల డిప్యూటేషన్లను ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. వారు పీసీసీఎఫ్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ నిర్ణయం మంత్రి కొండా సురేఖకు ముందస్తు సమాచారం లేకుండానే జరిగిందన్న ప్రచారం ఇప్పుడు సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే మంత్రి కొండా సురేఖ వివాదం.. అటు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నవేళ.. మరో ఘటన జరిగింది. రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు సంబంధించిన శాఖలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అటవీ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న పలువురు అధికారులు, ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే మంత్రి కొండా సురేఖకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ నిర్ణయం జరిగిందన్న ప్రచారం ఇప్పుడు ప్రభుత్వ వర్గాల్లో చర్చకు దారితీసింది.డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారులు వెంటనే పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం వెనుక పరిపాలనా కారణాలే ఉన్నాయా లేక ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో దీనికి ఏమైనా సంబంధం ఉందా అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో మొదలైంది.అటవీ శాఖలో వివిధ బాధ్యతల్లో డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఆయా శాఖకు సంబంధించిన కీలక పరిపాలనా నిర్ణయాలు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఆనవాయితీగా ఉంటుంది. అయితే.. తాజాగా అధికారుల డిప్యూటేషన్ రద్దు వ్యవహారంలో మంత్రి కొండా సురేఖకు ముందుగా సమాచారం ఇవ్వలేదన్న ప్రచారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.అయితే అటవీ శాఖలో అధికారుల డిప్యూటేషన్లను ఎందుకు రద్దు చేశారు.. ఏయే అధికారులను వెనక్కి పంపిస్తున్నారు.. అటవీ శాఖలో తదుపరి ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి అనే అంశాలపై అధికార వర్గాల్లో ముమ్మరంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నిర్ణయాన్ని పరిపాలనా చర్యల్లో భాగంగానే తీసుకున్నదా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు.. తన విదేశీ పర్యటన తర్వాత తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితకు సంబంధించిన వివాదంపైస్పందించారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత అంశాలపై తాను బహిరంగంగా మాట్లాడబోనని పేర్కొన్నారు. అధిష్ఠానం లేదా క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.ఒకవైపు కొండా సురేఖ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన కొనసాగుతుండగా..మరోవైపు ఆమె నిర్వహిస్తున్న అటవీ శాఖలో డిప్యూటేషన్లు రద్దు కావడం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని పెంచింది. ఈ రెండు పరిణామాలు ఒకే సమయంలో చోటుచేసుకోవడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో దీనిపై విస్తృత చర్చ జరుగుతోంది. అయితే డిప్యూటేషన్ల రద్దు నిర్ణయాన్ని కొండా సురేఖ వ్యవహారంతో ముడిపెట్టడానికి అధికారికంగా ఎలాంటి ఆధారాలు కనిపించడం లేదు. పరిపాలనా అవసరాల నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ప్రాథమిక విద్యను అందించడం కోసం 'జ్ఞానజ్యోతి'

దువ్వూరు, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) దువ్వూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో ఎఫ్ఎల్ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన "జ్ఞానజ్యోతి" అంగన్వాడీ టీచర్ల ఆరవ రోజు ముగింపు శిక్షణా కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు హాజరై ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ,అంగన్వాడీ టీచర్లు చిన్నారుల ప్రాథమిక విద్య, భాషా వికాసం, మానసిక--శారీరక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శిక్షణలో అందించే ఆధునిక బోధనా పద్ధతులు, ఆటల ద్వారా అభ్యసనం, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను అంగన్వాడీ టీచర్లు చక్కటి అవగాహన తో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడం. వారు వారి గ్రామంలో ఉన్నటువంటి తల్లిదండ్రులకు అందరికీ పిల్లల యొక్క భవిష్యత్తు ఎలా ఉంటుంది అనేది తల్లిదండ్రులకు అందరికీ అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. అలాగే హెడ్మాస్టర్ చేతుల మీదుగా జ్ఞాన జ్యోతి శిక్షణా మెటీరియల్ అందజేయడం జరిగింది.శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న అంగన్వాడీ టీచర్లు శిక్షణ బృందం ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రాక్టికల్ కార్యకలాపాలు మరియు వినూత్న బోధనా పద్ధతులపై శిక్షణ పూర్తి చేసుకున్నారు.చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే "జ్ఞానజ్యోతి" శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు సుబ్బారెడ్డి,విజయ భాస్కర్,రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య కళావతి, వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నందవరం మండల అధ్యక్షులుగా వాల్మీకి దండు వీరేష్ ఏకగ్రీవంగా ఎంపిక

ఎమ్మిగనూరు, అగస్ట్ 25(ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ మరియు బీజేవైఎం కర్నూలు జిల్లా అధ్యక్షులు కేశవ్ ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ మరియు నందవరం మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ స్వామి అధ్వర్యంలో ఎకగ్రీవంగా నందవరం మండలం బీజేవైఎం అధ్యక్షులుగా దండు వీరేష్ గారిని ఎకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగుంది.ఈ సందర్భంగా రాజశెఖర్ స్వామి గారు మాట్లాడుచూ మండలంలో రొజు రోజుకు బిజెపి పార్టి అభివృద్ది చెందడం హర్షించదగిన విషయం అలాగే బవిష్యత్తు బిజెపి సైనికుల్లా బీజేవైఎం కార్యకర్తలు పనిచేయాలని కోరారు. యువతను ఏకం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, నందవరం మండలంలో బీజేవైఎంను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని దండు వీరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు మజారా లోకేష్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, బీజేవైఎం ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు బంగి రాజేష్, ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు బి ల్ నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, మల్లికార్జున, కళ్యాల్ శివ, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ శివ, హరి, పంపయ్య, తిమ్మప్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పర్యాటక విజన్ 2047 కార్యాచరణ సిద్ధం

2047 నాటికీ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ల ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి.

జయశంకర్ భూపాలపల్లి : తెలంగాణను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడంతో పాటు, 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడంలో పర్యాటక రంగాన్ని కీలక భాగస్వామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి పర్యాటక ప్రాంతాలు గుర్తింపు, విజన్ 2047 కార్యాచరణ అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ లక్ష్య సాధనలో భాగంగా రూపొందించిన తెలంగాణ టూరిజం విజన్ 2047' కార్యాచరణ ప్రణాళికలో పర్యాటకుల అనుభూతిని మెరుగుపరచడం, స్థానిక ప్రాంతాల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులను మెరుగుపరచి, ఏడాది పొడవునా పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని తెలిపారు. హోమ్‌స్టేలు, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్ల ద్వారా స్థానికులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచనున్నట్లు తెలిపారు. ఏఐ ఆధారిత ఇటినరరీ ఇంజిన్, 'తెలంగాణ పాస్' డిజిటల్ వాలెట్, రియల్‌టైమ్ డేటా డ్యాష్‌బోర్డుల ద్వారా పర్యాటకులకు ఆధునిక డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు బతుకమ్మ, బోనాలు, మేడారం జాతర వంటి ప్రత్యేక ఉత్సవాలను గ్లోబల్ ఈవెంట్లుగా అభివృద్ధి చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత, కార్బన్-న్యూట్రల్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగించి సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని స్పష్టంచేశారు.రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ 100 వీకెండ్ గేట్‌వే గమ్యస్థానాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని పాండవులగుట్ట, ఘన్‌పూర్ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ (కోటగుళ్లు), శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, రెడ్డి గుడి, సావత్‌భద్ర ఆలయం, వేణుగోపాల స్వామి ఆలయం, ముడుగుల్ల దేవాలయం వంటి ప్రాంతాలను వారాంతపు పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేసే అవకాశాలను ప్రణాళికలో గుర్తించామని తెలిపారు.ఈ ప్రాంతాలకు సమీపంలోని రామప్ప ఆలయం, రామప్ప సరస్సు, లక్నవరం సరస్సు, వేయి స్తంభాల ఆలయం, మైలారం గుహలు, ఘన్‌పూర్ సరస్సు, నైనపాక, కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, గట్టమ్మ ఆలయం, కాళేశ్వరం త్రికూట ఆలయ సముదాయం వంటి పర్యాటక ప్రాంతాలను అనుసంధానించడం ద్వారా సమగ్ర టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగాఆధ్యాత్మిక, చారిత్రక, పర్యావరణ, జలపాతాలు, సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. యాదాద్రి, భద్రాచలం, వేములవాడ, రామప్ప, అలంపూర్, చార్మినార్, గోల్కొండ, కుంటాల జలపాతం, బౌద్ధ పర్యాటక ప్రాంతాలు ఇందులో కీలకంగా ఉన్నాయని వివరించారు.సురక్షితమైన పర్యాట కానికి ప్రోత్సాహంపర్యాటకుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ 'మహిళా మిత్ర' నెట్‌వర్క్, అత్యవసర పానిక్ బటన్లు, సీసీటీవీ నెట్‌వర్క్ వంటి సదుపాయాలను విస్తరించనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చార్మినార్ నుంచి గోల్కొండ వరకు 'హైదరాబాద్ ఆఫ్టర్ డార్క్ మైల్', నైట్ బజార్లు, ఫుడ్ ఫెస్టివల్స్ ద్వారా పర్యాటక వ్యవస్థను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.ప్రజా భాగస్వామ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక సంస్కృతి?సంప్రదాయాలను సమన్వయం చేస్తూ తెలంగాణను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా, అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే 'తెలంగాణ టూరిజం విజన్ 2047' ప్రధాన లక్ష్యమని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, పర్యాటక అధికారి రఘు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా విశ్వాసమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది

క్షేత్రస్థాయిలో పోలీసింగ్ బలోపేతమే లక్ష్యం: ఎస్పీ డా. శబరీష్,

మహబూబాబాద్ జిల్లా. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కిట్‌లను, రికార్డులను, వివిధ గదులను, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. రిసెప్షన్‌ను సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, స్టేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందితో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి విధి నిర్వహణ, ఎదురవుతున్న డ్యూటీ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనతో స్వేచ్ఛగా పంచుకోవచ్చని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిబ్బందికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా రొటీన్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన రికార్డులు, అఆ ఈతిశ్రీవబ (అజీబవ అతిజీతీతివబ), దర్యాప్తు పత్రాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల పెండెన్సీ, రికార్డుల నిర్వహణ, అఅఔలో వివరాల నమోదు, అప్‌డేషన్ తదితర అంశాలను సమీక్షించారు. ప్రతి కేసు దర్యాప్తులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలను సేకరించి, శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ూఎ రాజుతో కేసుల దర్యాప్తు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల అప్‌డేషన్, అఅఔ నిర్వహణ, ఎఖూల పనితీరు తదితర అంశాలపై ఎస్పీ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించి, ప్రతి కేసుకు సంబంధించిన రిపోర్టులు, రికార్డులు, అఆ ఈతిశ్రీవబను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎఖూల పనితీరుపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి ఎఖూ తనకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారానికి కనీసం ఒకసారి గ్రామాలను తప్పనిసరిగా సందర్శించి, ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరియు భద్రతా భావన కలిగించే విధంగా పనిచేయాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, గుడుంబా మరియు ఇతర అక్రమ మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. గుడుంబా తయారీ, అక్రమ విక్రయాలు, రవాణాపై నిరంతరం దాడులు నిర్వహిస్తూ కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టాలని, అక్రమ మద్యం తయారీ కేంద్రాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగంపై పటిష్టమైన నిఘా కొనసాగించాలని తెలిపారు.పోలీసింగ్ అనేది కేవలం పోలీస్ స్టేషన్‌కు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతర అనుసంధానంతో కొనసాగాలని ఎస్పీ తెలిపారు. అధికారులు, సిబ్బంది కేసుల విచారణలో భాగంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలించి దర్యాప్తు నాణ్యతను పెంచాలని సూచించారు. నేరాల నియంత్రణలో ముందస్తు నిఘా, నిరంతర ఫీల్డ్ విజిట్స్ కీలకమని పేర్కొన్నారు.అఅఔలో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

హెవీ వెహికల్స్ సిటీ బయట పార్క్ చేసేల చర్యలు తీసుకోవాలి

రహదారులపై ఎడ్జ్ లైన్స్ స్పష్టంగా కనిపించాలి

వెండింగ్ జోన్లకు స్థలాన్ని కేటాయించాలి వినాయక విగ్రహాలను విక్రయించేందుకు ప్రత్యేక ప్రదేశాల కేటాయింపునకు చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ : జిల్లా కలెక్టరేట్ లో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్లు, భవనాలు శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో రోడ్డు భద్రత సంబంధించి చేపట్టిన చర్యల గురించి ఆర్ అండ్ బి ఈఈ దేవిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ... ప్రతీ వాహనదారులు రోడ్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు ప్రైవేట్ బస్సులు, టాక్సీ వాహనాలు రోడ్ల పక్కన నిలిపి ఉంచడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, రంగలీలా మైదానం, హయగ్రీవాచారి మైదానంలో నిలిపేవిధంగా మున్సిపల్, కుడా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకోవాలన్నారు రహదారులపై హద్దులకు సంబంధించి లైన్ మార్కింగ్ స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలన్నారు. వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయకుండా నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రహదారులపై విద్యుద్దీపాలు వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు బాధితుల ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో సమీప ఆసుపత్రులను గుర్తించి అక్కడికి తరలించే విధంగా అత్యవసర వాహనాల డ్రైవర్లకు, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నార ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి త్వరగా క్షతగాత్రులను వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి హాస్పిటల్స్ కు తరలించేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హసన్ పర్తి చెరువు కట్ట వద్ద రహదారి వెడల్పు చేయడం జరిగిందని, రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని, పోతన నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డును ఆనుకుని హెవీ వెహికల్స్, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలు పార్కు చేసి ఉంటున్నాయని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా.... సిటీ కి దూరంగా వాహనాలు పార్కు చేసే ప్రదేశాలను అధికారులు గుర్తించాలన్నారు. ప్రైవేట్ బస్సులు, వాహనాలు రోడ్డు పక్కన ఇష్టారీతిన నిలిపి ఉంచుతున్నారని, వాహన యజమానులతో అధికారులు మాట్లాడి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ఫుట్ పాత్ లను ఆక్రమించడంతో.... పాదాచారులకి ఇబ్బందులు తలెత్తుతున్నాయని,స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటుకు స్థలాలను పరిశీలించాలని సూచించారు. స్ట్రీట్ వెండర్స్ ఎక్కడపడితే అక్కడ విక్రయాలు చేయకుండా, స్ట్రీట్ వెండింగ్ జోన్లలోనే విక్రయాలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్ట్రీట్ వెండర్స్ కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించాలన్నారు. గణపతి విగ్రహాలు ప్రధాన రహదారుల పక్కన కాకుండా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఖాళీ మైదానంలో క్రయ విక్రయాలు చేసుకునేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మట్టి గణపతులను ప్రతిష్టించుకునే విధంగా అవగాహన కల్పించాలని, విగ్రహాల క్రయ విక్రయాలకు మున్సిపల్ శాఖ అధికారులు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అన్నారు.

బిజినెస్

హోండా సరికొత్త టూవీలర్లు

స్కూటర్ ధర 1.70 లక్షలు

బైక్ ధర రూ. 2.22 లక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హోండా.. దేశీయ మార్కెట్లోకి సరికొత్త టూవీలర్లను తీసుకొచ్చింది. అడ్వెంచర్‌స్టైల్డ్ కలిగిన ఏడీవీ 160 స్కూటర్‌ను ప్రవేశపెట్టింది. ఈ వాహనం ధర రూ.1.70 లక్షలుగా నిర్ణయించింది. 156.9 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ లిక్విడ్-కూల్డ్, సింగిల్- సిలిండర్ ఇంజిన్‌తో 16.09 బీహెచ్‌పీ శక్తినివ్వనున్నది. దానంతటదే స్టార్ట్, స్టాప్ అయ్యే టెక్నాలజీ ఉండటంతో ఇంధనం ఆదా కానున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించారు. అలాగే రెబల్ 300పేరిట 286 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో ఓ బైక్‌ను పరిచయం చేసింది. దీని ప్రారంభ ధర రూ.2.22 లక్షలుగా నిర్ణయించింది. సంస్థ వెబ్‌సైట్‌పై రూ.5వేల టోకెన్ ఎమౌంట్‌తో ఈ వాహనాలను బుక్ చేసుకోవచ్చు. అక్టోబర్‌లో డెలివరీలు మొదలవుతాయి.

హైదరాబాద్‌లో ఎన్విడియా రూబిన్ జీపీయూలు



హైదరాబాద్ : ప్రపంచవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న గిగావాట్ కంప్యూట్ సామర్థ్యంలో భాగంగా హైదరాబాద్‌లోని తన తొలి ఏఐ ఫ్యాక్టరీలో వెరా రూబిన్ ఎన్‌వీఎల్ 72 ర్యాక్ స్కేల్ సిస్టమ్స్‌గా సుమారు 9,000 ఎన్విడియో రూబిన్ జీపీయూలను ఏర్పాటు చేసేందుకు ఏఎంఐ ముందుకొచ్చింది. గ్రీన్‌కో ప్రమోటర్లు ఏర్పాటు చేసిన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్‌ఫామ్ ఏఎం ఇంటెలిజెన్స్ ఎనర్జీ, కంప్యూట్, ఇన్నోవేషన్ సమ్మిళితంతో ఏఐ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తూ ప్రపంచంలోనే అగ్రగామి ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థగా ఎదిగేందుకు క్రమంగా అడుగులు వేస్తున్నది. ఈ లక్ష్యం దిశగా తొలి అడుగు వేస్తూ హైదరాబాద్‌లోని తన తొలి ఏఐ ఫ్యాక్టరీ కోసం 2027 తొలి త్రైమాసికంలో డెలివరీ అయ్యేలా వెరా రూబిన్ కొనుగోలుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. 30 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ వెరా రూబిన్ ఎన్‌వీఎల్ 72 ర్యాక్ స్కేల్ సిస్టమ్స్‌గా ఏర్పాటు చేయనున్న 9000 ఎన్విడియో రూబిన్ జీపీయూలు ఈ ఆర్డర్‌లో ఉందని కంపెనీ చైర్మన్ అనిల్ చలమశెట్టి తెలిపారు.

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కొత్త రూల్స్.. సెల్లర్లకు కొత్త టెన్షన్!

పండుగల సీజన్ షాపింగ్ మొదలవుతున్న తరుణంలో ఈ--కామర్స్ సంస్థలు తమ ప్లాట్‌ఫాంలపై విక్రయించే సెల్లర్స్‌కి షాకిచ్చాయి. ఆర్డర్ల రద్దుకు సంబంధించి సెల్లర్ ఫీజులు, పెనాల్టీలు పెరిగే విధంగా విధానాలను సవరించాయి. అమెజాన్ ఇండియా తమ సెల్లర్ ఫోరంలో ఉంచిన నోటీసు ప్రకారం కంపెనీ తమ ఈజీ షిప్, సెల్ఫ్ షిప్ సర్వీసులను ఉపయోగించుకునే సెల్లర్లకు సంబంధించి ఆర్డర్ క్యాన్సిలేషన్ ఫీజులను లెక్కించే విధానాన్ని మార్చింది. ఇది ఆగస్టు 17 నుంచి అమల్లోకి తెచ్చింది. ఈజీ షిప్ కింద విక్రేతలు తమ ఉత్పత్తులను తామే నిల్వ చేసుకుని, ఆర్డరు వచ్చినప్పుడు ప్యాక్ చేసి, ఈజీ షిప్ పికప్ ఎగ్జిక్యూటివ్‌కి అందిస్తారు. వారు ఆ ప్రోడక్టును సకాలంలో డెలివరీ అయ్యేలా చూస్తారు. ఇక సెల్ఫ్ షిప్ విషయానికొస్తే విక్రేత స్వయంగా తమ కొరియర్ లేదా డెలివరీ సర్వీసును ఉపయోగించి కొనుగోలుదారులకు ప్రోడక్టును చేరవేస్తారు. ఇందులో అమెజాన్ లాజిస్టిక్స్ ప్రమేయమేమీ ఉండదు. ఇప్పటివరకు కేటగిరీ రిఫరల్ చార్జీ ఆధారంగా ఉండే ఫీజులు, ఇకపై ఆర్డరు విలువలో ఇంత శాతం అని లెక్కించనున్నట్లు అమెజాన్ ఇండియా పేర్కొంది. సవరించిన విధానం ప్రకారం రూ. 10,000 లోపు విలువ చేసే ఆర్డర్లపై 10 శాతం చార్జీ ఉంటుంది. రూ. 10,001 నుంచి రూ. 50,000 వరకు ఆర్డర్లపై 8 శాతంగా, అక్కడి నుంచి రూ. 1,00,000కు విలువ చేసే ఆర్డర్లపై 5 శాతం, అంతకు మించిన వాటిపై 2 శాతంగా చార్జీలు ఉంటాయి. 18 శాతం జీఎస్‌టీ అదనంగా ఉంటుంది. కొనుగోలు అభ్యర్థన మేరకు కాకుండా ఇతరత్రా ఏవైనా కారణాల వల్ల విక్రేత క్యాన్సిల్ చేసినా ఈ చార్జీలు వర్తిస్తాయి. ముందుగా పేర్కొన్న షిప్పింగ్ తేదీకి 24 గంటల్లోపల విక్రేత పంపించకపోతే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దయిపోతుంది.

క్లోజింగ్ ఫీజు పెంపు..

ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్, ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ మాధ్యమాలవ్యాప్తంగా సెప్టెంబర్ 7 నుంచి క్లోజింగ్ ఫీజులను పెంచనున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. ఉత్పత్తి ధర శ్రేణిని బట్టి అమెజాన్‌లో ఉత్పత్తిని విక్రయించిన ప్రతిసారి క్లోజింగ్ ఫీజును కంపెనీ విధిస్తుంది. రూ. 500 వరకు ధర ఉండే ఉత్పత్తులపై ఫీజు రూ. 1 చొప్పున, రూ. 500కి

మించిన ధర ఉండే వాటిపై రూ. 3 చొప్పున పెంపు ఉంటుంది. ఇంధన, లాజిస్టిక్స్ వ్యయాలు పెరగడం ఇందుకు కారణమని సంస్థ తెలిపింది. మరోవైపు, ఆర్డర్ ఫుల్‌ఫిల్‌మెంట్‌లో లోపాలకు సంబంధించి మూడంచెల పెనాల్టీ విధానాన్ని ఫ్లిప్‌కార్ట్ ఆగస్టు 23 నుంచి అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం హామీ ఇచ్చిన డిస్పాచ్ డేట్ (డీబీడీ) కల్లా పికప్ చేసుకోవడానికి ఉత్పత్తిని సిద్ధం చేయకపోతే, ప్రతి షిప్‌మెంట్‌పై రూ. 30 జరిమానా ఉంటుంది. ఆర్డరును విక్రేత క్యాన్సిల్ చేసినా, లేదా మూడు సార్లు డిస్పాచ్ గడువు దాటిపోయి క్యాన్సిల్ అయిపోయినా ఒక్కో షిప్‌మెంట్‌కి రూ. 60 పెనాల్టీ ఉంటుంది. ఒకవేళ ఆర్డరులో జాప్యం జరిగి, తదుపరి రద్దయిపోతే పెనాల్టీ రూ. 90కి పెరుగుతుంది. గతంలోనైతే డీబీడీని ఉల్లంఘిస్తే కొంత సమయం పాటు విక్రేత అకౌంటును లాక్ చేసేసేవారు. ఫలితంగా విక్రేత వ్యాపారంపై గణనీయంగా ప్రభావం పడేది. ఫ్లిప్‌కార్ట్‌లో కొత్తగా చేరిన విక్రేతలకు తాజా విధానం వర్తించదు. సెల్లర్లు మరింత మెరుగ్గా ప్లాన్ చేసుకునేందుకు, కస్టమర్ అనుభూతిని మరింత మెరుగుపర్చేందుకే ఈ మార్పులు, చేర్పులను ఉద్దేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. డీబీడీ నిబంధనలు సరిగ్గా పాటించే వారికి వేగంగా చెల్లింపులు జరపడం, కాంప్లిమెంటరీగా అడ్వర్?టజింగ్ క్రెడిట్స్ ఇవ్వడం మొదలైన రూపాల్లో ప్రయోజనాలు కూడా ఉంటాయని వివరించాయి. 'మా ప్లాట్‌ఫాం ద్వారా కస్టమర్లు ఇచ్చే ఆర్డర్లను విక్రేతలు విశ్వసనీయంగా డెలివరీ చేయాలని మేము ఆశిస్తాం. సకాలంలో, విశ్వసనీయతతో ఫుల్‌ఫిల్‌మెంట్ ఉండేలా చూసేందుకే ఈజీ షిప్, సెల్ఫ్--షిప్ సెల్లర్లకు సంబంధించిన క్యాన్సిలేషన్ ఫీజులను సవరించాం. దీనికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఆర్డరును విక్రేత క్యాన్సిల్ చేసినప్పుడు మాత్రమే ఇది వర్తిస్తుంది. అలాంటి సందర్భాలు చాలా అరుదుగా ఉంటాయి. అమెజాన్‌డాట్‌ఇన్‌లో వచ్చే ఆర్డర్లలో వీటి వాటా 1 శాతం కన్నా తక్కువే. విక్రేతల పరిధిలో లేని అంశాల వల్ల ఆర్డరు రద్దయిన పక్షంలో వారు నష్టపోకుండా చూసేందుకు తగు జాగ్రత్త చర్యలు కూడా అమలు చేస్తున్నాం' అని అమెజాన్ ప్రతినిధి తెలిపారు.

మాపై భారం సరికాదు..

ఒకోసారి డెలివరీ సిబ్బంది సకాలంలో రాకపోవడం వల్ల కూడా ఆర్డరు రద్దయ్యే అవకాశం ఉంటుందని, ఇలా తమ పరిధిలో లేని అంశాలకు కూడా తమనే బాధ్యులను చేస్తే ఎలా అని కొత్త విధానాలను కొందరు విక్రేతలు అంటున్నారు. అలాంటి సందర్భాల్లో క్యాన్సిలేషన్ ఫీజులను తమపైనే మోపడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా ఒకే ఉత్పత్తికి సంబంధించి అమెజాన్‌కి చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకునే విక్రేతలు, ఈజీ షిప్‌ని ఉపయోగించుకునే సెల్లర్లు కట్టే ఫీజుల మధ్య ఒక్కో యూనిట్‌కి దాదాపు రూ.45 మేర వ్యత్యాసం ఉంటుందని, దీనివల్ల విక్రేతలకు సమాన అవకాశాలు లభించవని వారు పేర్కొన్నారు. అత్యుత్తమ సర్వీస్ ప్రమాణాల ఆవశ్యకతను విక్రేతలు అర్థం చేసుకోగలరని, కాకపోతే సరిగ్గా పండుగ సీజన్ ముందు క్యాన్సిలేషన్ తదితర పెనాల్టీలను ఈ--కామర్స్ సంస్థలు పెంచేయడమనేది ఆందోళనకరమైన విషయమని ఫోరం ఫర్ ఇంటర్నెట్ రీసెల్లర్స్, సెల్లర్స్ అండ్ ట్రేడర్స్ (ఫస్ట్ ఇండియా) ట్రస్టీ వినోద్ కుమార్ తెలిపారు. చాలా తక్కువ మార్జిన్లు, పెరుగుతున్న ఖర్చులతో సతమతమవుతున్న చిన్న, మధ్య తరహా సంస్థలపై దీని ప్రభావం భారీగా ఉంటుదన్నారు. ఆర్డర్లు రద్దు కావడానికి, జాప్యానికి సంబంధించి ప్రతి దానికీ విక్రేతే కారణం కాబోరని.. లాజిస్టిక్స్ వైఫల్యం, ప్లాట్‌ఫాంలో సమస్యలు, డిమాండ్ ఒక్కసారిగా పెరగడం, కస్టమర్ల వైపు నుంచి ఉండే సవాళ్లు కూడా కారణంగా ఉంటాయని వివరించారు.

ఇండో-అమెరికా వాణిజ్య బలోపేతానికి..

హైదరాబాద్ : భారత్‌కు అమెరికా రాయబారి సెర్గియో గోర్, ఆ దేశ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఇక్కడి చారిత్రక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఉన్నతస్థాయి బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం, పారిశ్రామిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ఈ మీటింగ్ జరిగినట్టు మంగళవారం విడుదలైన ఓ ప్రకటన పేర్కొన్నది. ఇక అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ విందు సమావేశంలో రక్షణ రంగ తయారీ, సెమీకండక్టర్స్, ఫార్మాస్యూటికల్స్, టెక్నాలజీ తదితర రంగాలకు చెందిన కంపెనీల కీలక ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో ప్రపంచ శ్రేణి వ్యాపార పెట్టుబడులకు వ్యూహాత్మక ద్వైపాక్షిక విధానంపై చర్చ జరిగింది. 'అమెరికా,

భారత్‌లు చాలా కాలం నుంచి వ్యూహాత్మకంగా కలిసి పని చేస్తున్నాయి. నేడు రక్షణ, సాంకేతికత, లైఫ్ సైన్సెస్, అంతరిక్ష రంగాల్లో బలమైన సహకారం నడుస్తున్నది. ఇది దీర్ఘకాలిక వ్యాపార భాగస్వామ్యాల పునాదిపై నిర్మితమైంది. ఈ భాగస్వామ్యాలకు మీలాంటి ఎందరో తమ డీల్స్ ద్వారా దోహదం చేశారు' అని గోర్ అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన వ్యాపార, పారిశ్రామికవేత్తలు ట్రస్ట్ ఇనీషియేటివ్, పాక్స్ సిలికా, యూఎస్-ఇండియా కాంపాక్ట్, యూఎస్-ఇండియా వ్యూహాత్మక మినరల్ రికవరీ ఇనీషియేటివ్‌లను సద్వినియోగం చేసుకోవాలని గోర్ పిలుపునిచ్చారు.

స్పోర్ట్స్

మెరిసిన పసిందు, దినుష.. ఇంకా వెనుకబడే ఉన్న శ్రీలంక

టీమిండియాతో రెండో టెస్టు మూడో రోజు ఆటలో శ్రీలంక పోరాట పటిమ కనబరిచింది. కొలంబోలో 8/2 ఓవర్‌నైట్ స్కోరుతో మంగళవారం ఆట మొదలుపెట్టింది ఆతిథ్య జట్టు. కాసేటికే ఓపెనర్ కమిల్? మిశారా (19) వెనుదిరిగినప్పటికీ.. నాలుగో నంబర్ బ్యాటర్ పసిందు సూరియబండారా పట్టుదలగా నిలబడ్డాడు.

మెరిసిన పసిందు

భారత బౌలర్ల సహనానికి పరీక్ష పెడుతూ.. కమిందు మెండిస్‌తో కలిసి ఐదో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మొత్తంగా 133 బంతులు ఎదుర్కొన్న పసిందు తొమ్మిది ఫోర్ల సాయంతో 80 పరుగులు సాధించాడు. అయితే, సెంచరీ దిశగా పయనిస్తున్న వేళ రవీంద్ర జడేజా అద్భుత బంతితో పసిందును బౌల్డ్ చేశాడు. దీంతో టీమిండియాకు మంచి బ్రేక్ లభించింది. మిగిలిన వారిలో కమిందు మెండిస్ (32) ఫర్వాలేదనిపించగా.. కెప్టెన్ ధనంజయ డి సిల్వ (8) విఫలమయ్యాడు. వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్‌వెల్లా డకౌట్ అయి నిరాశపరచగా.. ఈసారి సొనాల్ దినుష బాధ్యత తీసుకున్నాడు. అతడికి తోడుగా కేశారా నువాంత (74 బంతుల్లో 18) నిలబడ్డాడు.

దినుష పోరాటం

మంగళవారం ఆట ముగిసే సమయానికి దినుష 137 బంతుల్లో 85 పరుగులతో అజేయంగా నిలవగా.. అతడికి తోడుగా లాహిరు కుమార (8లి) నిలిచాడు. వర్షం వల్ల భోజన విరామం తర్వాత ఆటకు అంతరాయం కలిగింది. ఆ తర్వాత చాలా సేపు ఆట కొనసాగగా.. మూడో సెషన్‌ను

మధ్యాహ్నం 3.45 నుంచి సాయంత్రం 5.45 నిమిషాల వరకు నిర్వహించాలని భావించారు. అయితే, మరోసారి వర్షం వల్ల అంతరాయం కలగడంతో దాదాపు ఇరవై ఎనిమిది నిమిషాలకు ముందుగానే ఆటను నిలిపివేశారు. అప్పటికి శ్రీలంక ఎనిమిది వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా కంటే.. ఇంకా 238 పరుగులు వెనుబడి ఉంది. ఓవరాల్‌గా భారత బౌలర్లలో ప్రసిద్ కృష్ణ, మానవ్ సుతార్ చెరో మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. కాగా రెండో రోజు ఆటలో భారత్ తొమ్మిది వికెట్ల నష్టానికి 503 పరుగుల వద్ద తమ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.

రసవత్తరంగా నార్త్-వెస్ట్ పోరు
ఈస్ట్‌జోన్ భారీ విజయం

బెంగళూరు: దులీప్ ట్రోఫీలో వెస్ట్, నార్త్ జోన్ మధ్య జరుగుతున్న రెండో క్వార్టర్స్ పోరు ఆసక్తికరంగా సాగుతున్నది. విజయం ఇరుజట్ల మధ్య దోబూచులాడుతున్న వేళ.. గెలుపునకు వెస్ట్‌జోన్‌కు 67 పరుగులు అవసరమవగా నార్త్‌కు 3 వికెట్లు కావాలి. ఈ నేపథ్యంలో ఆట ఆఖరి రోజైన బుధవారం ఎవరిని విజయం వరిస్తుందనేది ఆసక్తికరం. మూడో రోజు ఓవర్‌నైట్ స్కోరు 107/4తో ఆట ఆరంభించిన నార్త్.. 222 రన్స్‌కు ఆలౌటై ప్రత్యర్థి ఎదుట 287 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. ఛేదనలో రుతురాజ్ గైక్వాడ్ సేన ఆట ముగిసే సమయానికి 220/7తో నిలిచింది. ముషీర్ ఖాన్ (96), రుతురాజ్ (66) రాణించారు. ఉర్విల్ పటేల్ (17 బ్యాటింగ్), తనుష్ కొటియాన్, శార్దూల్ ఠాకూర్ ఉండటంతో విజయంపై వెస్ట్ భరోసాగా ఉంది. ఇక నార్త్‌ఈస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈస్ట్‌జోన్ ఇన్నింగ్స్ 210 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి సెమీస్‌కు చేరింది

కార్ల్‌సన్‌ను ఓడించిన 15 ఏళ్ల కుర్రాడు.. 50 ఎత్తుల్లోనే అద్భుత విజయం..!

చదరంగంలో భారత కుర్రాళ్లు అసమాన విజయాలతో దూసుకెళ్తున్నారు. గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద, గుకేశ్, అర్జున్ ఎరిగేసి వంటి వారు ఇప్పటికే తామేంటో నిరూపించుకోగా.. 15 ఏళ్ల వందన్ అలంకార్ సవాయ్ వీరి సరసన చేరాడు. అలాఅనీ అతడేమీ తాజాగా ఏ టోర్నీలోనో విజేతగా నిలవలేదు. కానీ.. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి వార్తల్లో నిలిచాడీ యువ సంచలనం. పదిహేనేళ్ల భారత కుర్రాడి చేతిలో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ కంగుతిన్నాడు. కేవలం 50 ఎత్తుల్లోనే చెస్ దిగ్గజాన్ని చిత్తు చేశాడు వందన్ అలంకార్ సవాయ్ అనే పిల్లాడు. అయితే..ఇంతటి గొప్ప విషయాన్ని అతడు తన తల్లిదండ్రులకు కూడా చెప్పలేదు. చివరకు వాళ్లే తమ కుమారుడు కార్ల్‌సన్‌ను ఓడించిన విషయం తెలిసి ఉప్పొంగిపోయారు. చెస్.కామ్(జస్ట్రవం.ఎశీఎ)వీక్లీ బ్లైటిల్డ్ మంగళవారం ఈవెంట్లో.. ఈఎల్‌వో రేటింగ్ 2,288 ఉన్న వందన.. లెజెండరీ ఆటగాడైన కార్ల్‌సన్‌పై పైచేయి సాధించి ఔరా అనిపించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన వందన్.. అత్యుత్తమ ఆటగాడైన కార్ల్‌సన్ పొరపాటు చేయడంతో తాను షాకయ్యానని చెప్పాడు. అంతర్జాతీయ స్థాయిలో మాస్టర్‌గా అవతరించడమే నా లక్ష్యం. ఇప్పటికే నా వయసు వారు గ్రాండ్‌మాస్టర్లు అయ్యారు. నేను కూడా ఏదో ఒకరోజు ఆ హోదా అందుకుంటా. అప్పటివరకూ నేను చరిత్ర, రాజనీతి శాస్త్రంపై దృష్టి సారిస్తాను అని వందన్ పేర్కొన్నాడు.

రవితేజ, దిల్‌రాజుల మూవీ #SVn64 త్వరలో టైటిల్ అనౌన్స్‌మెంట్

'ఇరుముడి' సంచలన బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్న మాస్ మహారాజా రవితేజ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు సిద్ధమయ్యారు. దర్శకుడు హసిత్ గోలితో కలిసి రవితేజ ఓ హార్డ్‌కోర్ ఎంటర్‌టైనర్ చేయనున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవితేజ, హసిత్ గోలి, ఎస్వీసీ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. తన ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో కమర్షియల్ ఎంటర్‌టైనర్లను రవితేజ మరో స్థాయికి తీసుకెళ్తే.. వైవిధ్యమైన కథలు, హ్యూమర్ తో హసిత్ గోలి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న సినిమా అంచనాలు పెంచింది. తాజాగా సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. చూఎఅ64 సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. దీంతో వచ్చే సంక్రాంతికి రవితేజ నుంచి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను అలరించనుంది.హసిత్ గోలి రూపొందించనున్న ఈ కామెడీ డ్రివెన్ కాన్సెప్ట్‌లో రవితేజ సరికొత్తగా కనిపించబోతున్నారు.

ఘనంగా "చిరంజీవి" మూవీ ప్రీ రిలీజ్

కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా "చిరంజీవి". ఈ చిత్రంలో ఈశ్వరి రావు, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. "చిరంజీవి" సినిమా ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యష్ మిట్టల్ మాట్లాడుతూ – మా కికు "చిరంజీవి" సినిమా సరికొత్త కంటెంట్ తో మీ ముందుకు రాబోతోంది. ఈ నెల 28న థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు కొరియోగ్రాఫర్ గోవింద్ మాట్లాడుతూ – ఈ సినిమా నాకొక పెద్ద అవకాశంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో డిఫరెంట్ కాన్సెప్ట్ తో సాంగ్ కొరియోగ్రాఫ్ చేశాం. సినిమా ఒక యూనిక్ కాన్సెప్ట్ తో మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. డీవోపీ రామకృష్ణ మాట్లాడుతూ – కికు "చిరంజీవి" సినిమాను ప్రేక్షకులు సీట్ ఎడ్జ్ లో కూర్చుని చూస్తారు. అంత థ్రిల్లింగ్ గా సినిమా మొత్తం ఉంటుంది. ఈ చిత్రానికి మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ గిరీష్ మాట్లాడుతూ – ఈ సినిమా ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి ఫ్రేమ్ వరకు మిమ్మల్ని ఎంగేజ్ చేస్తుంది. ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అన్నట్లు సినిమా తీసి చూడు అని చెప్పాలి. ఈ సినిమా కోసం కికు చాలా కష్టపడ్డాడు. ఆయన కష్టానికి ఫలితంగా మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు. యాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ – ఈ నెల 28న మా సినిమా రిలీజ్ కు వస్తోంది. తెలుగు ఆడియెన్స్ తెలుగు సినిమాలను చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారని భావిస్తున్నా. ఈ చిత్రానికి కికు అన్నీ తానై చూసుకున్నాడు. కొత్తదనం నిండిన సినిమాగా కికు "చిరంజీవి" మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు. ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ మాట్లాడుతూ – ఈ సినిమా మొదటి నుంచి చివరి వరకు ఒక్క నిమిషం కూడా మీరు చూపు తిప్పుకోకుండా ఎంగేజ్ చేసేలా ఉంటుంది. కికు, దీప్తి, డైరెక్టర్ శుభ గారు మొదటి నుంచి సినిమాను నమ్మారు. సినిమా కోసం కష్టపడుతున్నారు. ఇప్పటికీ అదే నమ్మకంతో ప్రమోషన్స్ చేస్తున్నారు. వాళ్ల నమ్మకం థియేటర్స్ లో నిజం కావాలి. ఈ సినిమా మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. జుబేదా అలీ మాట్లాడుతూ – ఈ సినిమా ట్రైలర్ చూసినప్పుడు కికులో ఒక హీరోతో పాటు ఒక విలన్, ఒక కమెడియన్ కనిపించారు. ఈ చిత్ర కథ ఎలా ఉంటుందో నాకు తెలియదు గానీ ట్రైలర్ తో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. ఈ సినిమా కోసం హీరో కికు, ప్రొడ్యూసర్ దీప్తి చాలా కష్టపడ్డారు. వాళ్లకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలి. అన్నారు. యాక్టర్ శ్రీకాంత్ అయ్యంగార్ మాట్లాడుతూ – చిన్న సినిమాను ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేయాలి. ఓటీటీలో కాకుండా థియేటర్స్ లో ఈ సినిమాను చూడమని కోరుతున్నా. కికు, దీప్తి ఈ చిత్రాన్ని ఇష్టపడి కష్టపడి చేశారు. ఇలాంటి వాళ్లను సపోర్ట్ చేస్తే మరిన్ని మంచి చిత్రాలు చేస్తారు. అన్నారు. ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ – ఇటీవల థియేటర్స్ కు ప్రేక్షకులు బాగా వస్తున్నారు. చిన్న చిత్రాలు ఆదరణ పొందుతున్నాయి. కికు, దీప్తి ఎన్నో అడ్డంకులు దాటుకుని తమ సినిమాను రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను కూడా మీరు సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ శుభ సాయి వెంకట్ మాట్లాడుతూ – మా సినిమాకు వచ్చిన ఇబ్బందులు సాల్వ్ అయ్యేలా ప్రొడ్యూసర్ కౌన్సిల్ తరుపున మా ప్రసన్న గారు సహకారం అందించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ కథలో ఒక డేరింగ్ రిస్కీ ఎలిమెంట్ ఉంది. అది ట్రైలర్ లో చూపించలేదు. అలాంటి రిస్కీ పాయింట్ ను నమ్మి మా ప్రొడ్యూసర్స్ సినిమా చేశారు. కథను నమ్మి నిలబడ్డారు. వారి కోసం మా మూవీ హిట్ కావాలి. ఈ నెల 28న మీరు ఇచ్చే రెస్పాన్స్ కోసం వెయిట్ చేస్తున్నాం. అన్నారు. ప్రొడ్యూసర్ దీప్తి నడిమింటి మాట్లాడుతూ – ఒక మంచి సినిమా చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. సినిమా కంటెంట్ మీద నమ్మకంతో ఈ నెల 28న ధైర్యంగా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం. మీరు థియేటర్స్ కు రండి ఎక్కడా డిజప్పాయింట్ అవరు. ప్రొడ్యూసర్స్ గా నా గ్యారెంటీ అది. ఈ సినిమాలో హీరోయిన్ రోల్ కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆమె మా మూవీ ప్రమోషన్స్ కి రాకపోవడం బాధాకరం. ప్రొడ్యూసర్ కౌన్సిల్ నుంచి మాకు సహకారం అందించిన ప్రసన్నకుమార్ గారికి, సినిమా మేకింగ్ టైమ్ లో సపోర్ట్ చేసిన ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు. హీరో కికు యనమల మాట్లాడుతూ – మా సినిమా ఈవెంట్ కోసం టైమ్ కేటాయించి మా కోసం వచ్చిన అతిథులకు థ్యాంక్స్ చెబుతున్నాం. మా చిత్రంలో అవకాశాన్ని ముఖ్యమని భావించి పనిచేసి ఇప్పుడు ప్రమోషన్స్ కు కూడా రాని వాళ్లను చూస్తుంటే బాధగా ఉంది. మా సినిమా ప్రమోషన్ ను ఏపీలోని పలు ప్రాంతాల్లో చేశాను. అక్కడ రెస్పాన్స్ చాలా బాగా వచ్చింది. హైదరాబాద్ లో ఒక కాలేజ్ వాళ్లు మాత్రం ఈవెంట్ కు పర్మిషన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. దాంతో మాకు సమయం వృథా అయ్యింది. కొన్ని థియేటర్స్ లో మా సినిమా ఫ్లెక్సీలను తీసేసి మరో పెద్ద సినిమా ఫ్లెక్సీలు పెడుతున్నారు. అది డబ్బింగ్ మూవీ. ఆ సినిమాకు ప్రాధాన్యత ఇవ్వండి తప్పు లేదు కానీ మన స్ట్రైట్ తెలుగు సినిమాను ఎందుకు సపోర్ట్ చేయరు అని అడుగుతున్నా. మన సినిమాలకు పక్క రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇవ్వరు, సపోర్ట్ చేయరు. ఇక్కడ తెలుగులో కూడా తెలుగు సినిమాకు సహకరించకుంటే ఎలా. ఎవరు సపోర్ట్ చేయకున్నా మేము భయపడము. మా కంటెంట్ మీద నమ్మకం ఉంది. తమ సినిమాల మీద నమ్మకం ఉన్న కొత్త వాళ్లు ఎవరైనా భయపడకుండా ఇండస్ట్రీకి రండి. మీ కంటెంట్ మిమ్మల్ని నిలబెడుతున్నా. ప్రసన్న గారు, ఛోటా కె ప్రసాద్ లాంటి వాళ్లు మా సినిమాకు ఎంతో సహకారం అందించారు.

"ఇడుపు కాయితం" మూవీ నుంచి 'శ్రీలత సాంగ్' ప్రోమో రిలీజ్

ప్రముఖ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా "ఇడుపు కాయితం". ఈ సినిమాలో తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్ గా నటిస్తోంది. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా "ఇడుపు కాయితం" సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు.

ఈ రోజు హీరో ప్రియదర్శి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయనకు బర్త్ డే విశెస్ తెలియజేస్తూ "ఇడుపు కాయితం" సినిమా నుంచి 'శ్రీలత సాంగ్..' ప్రోమో రిలీజ్ చేశారు. కొత్తగా పెళ్లయిన జంట శ్రీలత, శ్రీనివాస్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ గా ఈ పాటను చిత్రీకరించారు. ఈ సాంగ్ ప్రోమో ఎలా ఉందో చూస్తే – 'ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, ఓ శ్రీలత శ్రీలత శ్రీలత నువ్వు సిన్నబోకే నా శ్రీలత, శ్రీలత శ్రీలత శ్రీలత ఈ శ్రీనివాసుడే నీ జత' అని ఆకట్టుకునేలా సాగుతుంది. త్వరలో ఈ పాట ఫుల్ వెర్షన్ రిలీజ్ చేయనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మంచి మెలొడీ ట్యూన్ తో ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు.

"ఇడుపు కాయితం" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

నటీనటులు – ప్రియదర్శి, నాగదుర్గ, శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు, తదితరులు

"ఫాదర్" సినిమా టీజర్ రిలీజ్

డార్లింగ్ కృష్ణ, ప్రకాష్ రాజ్, అమృత అయ్యంగార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఫాదర్". ఈ చిత్రాన్ని ఆర్ సి స్టూడియోస్ బ్యానర్ పై ఆర్ చంద్రు, యమున చంద్రశేఖర్, ఆనంద్ పండిట్ నిర్మిస్తున్నారు. రాజమోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫాదర్, సన్ బాండింగ్ నేపథ్యంగా సాగే ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా కథతో తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ పాన్ ఇండియా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "ఫాదర్" సినిమా టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. "ఫాదర్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – తండ్రి(ప్రకాష్ రాజ్)ని దేవుడిలా కొలిచే కొడుకు కృష్ణ (డార్లింగ్ కృష్ణ). మళ్లీ జన్మంటూ ఉంటే కృష్ణకు తండ్రిగా పుట్టాలని కోరుకునేంత ప్రేమను గుండెల నిండా నింపుకుంటాడు తండ్రి. అంతగా ప్రేమించిన కొడుకును వదిలి తండ్రి దూరంగా వెళ్లిపోవాలనుకుంటాడు. ఈ ఎడబాటుకు కారణం ఏంటి, కొడుకును వదిలి తండ్రి ఎందుకు దూరంగా వెళ్లిపోవాలని అనుకున్నాడు వంటి అంశాలతో "ఫాదర్" సినిమా టీజర్ ఆసక్తికరంగా సాగింది. గగనపు సూర్యుడే, వెలుగుల చంద్రుడే, ధరణికి దేవుడే నాన్నా...అంటూ వచ్చిన బీజీఎం సాంగ్ హార్ట్ టచింగ్ గా ఉంది. ఫాదర్, సన్ రిలేషన్ నేపథ్యంగా ఒక బ్యూటిఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ చూడబోతున్నామనే ఇంప్రెషన్ ను ఈ టీజర్ కలిగిస్తోంది. నటీనటులు – డార్లింగ్ కృష్ణ, ప్రకాష్ రాజ్, అమృత అయ్యంగార్, నాగభూషణ ఎన్ ఎస్, రమేష్ ఇందిర, అవినాష్, హ్వాన్నవల్లి కృష్ణ, గగన్ బిఎ, తదితరులు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,